# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
18-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 31

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

## 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు దక్కని ఆమోదం ..అనుకూలంగా 278..వ్యతిరేకంగా 211 ఓట్లు

- రాజ్యాంగ సవరణకు అవసరమైన మద్దతు కరవు
- ఐక్యతను చాటుకున్న విపక్ష ఇండి కూటమి
- ప్రధాని మోడీ పిలుపు నిష్ఫలం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. లోక్‌సభలో సుదర్ఘ చర్చ అనంతరం బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో మొదొంతుల మెజార్టీని సాధించలేకపోయింది. ఈ బిల్లుతో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ



- మిగతా 2వ పేజీలో



## మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం

ఉత్తర దక్షిణ పేరుతో విభజన సరికాదు

ఈ దేశంలో అన్ని ప్రాంతాల వారికి సమాన హక్కులు

మహిళా బిల్లును వ్యతిరేకిస్తామని చెప్పడం సరికాదు

మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కుదరవు

డీలిమిటేషన్‌తో ఎస్సీ,ఎస్టీ సీట్లు పెరుగతాయి

వారి సీట్ల పెపును అడ్డుకోవడం సరికాదు

లోక్‌సభలో చర్చకు సమాధానం ఇచ్చిన అమిత్ షా



## బిజెపి గూటికి మల్లారెడ్డి!

కోడలు ప్రీతి రెడ్డితో కలిసి ప్రధాని నరేంద్ర మోడీతో ప్రత్యేక భేటీ

గులాబీ పార్టీతో కటీఫ్

కమలం పార్టీలో చేరడం ఖాయం

బిఆర్ఎస్ లో కలవరం..

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ మాజీ మంత్రి మల్లారెడ్డి ఫ్యామిలీ బీజేపీలో చేరనుందా?

3లో



# రేవంత్ పై విసుగు!

## ముఖ్యమంత్రిని లెక్క చేయని మంత్రులు

సీఎంపై ప్రతిపక్షాల ఆరోపణలకు స్పందించని అమాత్యులు

మంత్రుల పట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలదీ అదే తీరు

శాసనసభ్యులను మంత్రులు లెక్కచేయనందుకే

తెలంగాణ కాంగ్రెస్ లో విచిత్రమైన పరిస్థితి

ప్రతిపక్షాలు ముఖ్యమంత్రిని టార్గెట్ చేస్తే.. మంత్రులు లైట్ తీసుకుంటున్నారు. సీఎంను సమర్థిస్తూ విపక్షాల విమర్శలను తిప్పికొట్టాలన్న ఆలోచనే చేయడంలేదు. మరోవైపు మంత్రులపై ఆరోపణలు వస్తే.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పట్టించుకోవడంలేదు. మంత్రులకు మద్దతుగా కనీసం మీడియా సమావేశం కూడా నిర్వహించడంలేదు. తెలంగాణ కాంగ్రెస్ లో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితి ఇది. మంత్రులైనా, ముఖ్యమంత్రి అయినా.. తమకు సంబంధంలేదని, ఎవరిపై విమర్శలు, ఆరోపణలు వస్తే వారే సమాధానం చెప్పుకోవాలన్నట్లుగా ఉంది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** దీంతో సెక్రటేరియట్‌కు, గాంధీభవన్‌కు మధ్య దూరం పెరిగిందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ లీడర్ల రూటే సెపరేటు. మంత్రులంతా తమకు తామే సుప్రీమ్ అని, తమకు ఎవరితో ఏ అవసరం లేదనే భావనలో ఉన్నారట. పార్టీని, ప్రభుత్వాన్ని పట్టించుకునే నాథుడే లేరట. అంతా ఎవరికి వారు యమునా తీరే అన్నట్లు ప్రవర్తిస్తున్నారట. ప్రభుత్వంపై అపోజిషన్ లీడర్లు విమర్శలు చేస్తుంటే

- మిగతా 2వ పేజీలో



## ఢిల్లీపై పోరాడి గెలిచాం

ఇది ట్రైలర్ మాత్రమే

వీగిన బిల్లులపై స్టాలిన్

చెన్నై, ఏప్రిల్ 17: లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పందించారు.

2లో



## విమానాశ్రయ పరిధిలో నాయిస్ జోన్ ఎత్తివేత

నిబంధనలు సడలించిన తెలంగాణ ప్రభుత్వం

రియల్ వ్యాపారులకు వరం కానున్న జివో 168

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** :హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ

3లో

# వంగవీటి రాధాకు పిలుపు!

చంద్రబాబుతో ప్రత్యేక భేటీ

ఎమ్మెల్సీ, ఆపై మంత్రివర్గంలోకి..

లేకుంటే రాజ్యసభకు..

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో :**



వంగవీటి రాధాకృష్ణకు ఎట్టకేలకు పదవి దక్కనుంది. ఆయనకు ఎమ్మెల్సీ లేదా రాజ్యసభ పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. చంద్రబాబు ఆదేశాలతో ఆయనను కలిసేందుకు వచ్చిన

2లో

## పదేళ్లు అధికారంలో ప్రజలను ఎందుకు కలవలేదు

ఇప్పుడే పాదయాత్ర చేయాలని ఎందుకనో

కెటిఆర్‌పై విమర్శలు గుప్పించిన కవిత

ప్రజాసమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని నిదీస్తాం

జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత




**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. పాదయాత్ర చేస్తానని మాజీ మంత్రి కేటీఆర్ (ఐ÷ఖీ) ఇప్పుడు ఎందుకు అంటున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన

2లో




# ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

హోర్మూజ్ జలసంధి తెరిచి ఉంటుందని ప్రకటన

ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు

**టెహ్రాన్,(క్రైమ్ మిర్రర్):** ప్రపంచానికి ఇరాన్ శుభవార్త అందించింది. ర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటించింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో



## సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించిన ఆర్టిజన్లు

విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి

సిఎండితో చర్చలకు ఆదేశించిన డిప్యూటీ సీఎం

# మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై రెండ్రోజులుగా సుదీర్ఘ చర్చ జరిగింది. శుక్రవారం విపక్ష నేత రాహుల్ గాంధీ, తదితరులు మాట్లాడారు. సవరణ బిల్లును ఓడిస్తామని ప్రకటించారు. అనంతరం సభలో సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు. మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించామని అమిత్ షా పేర్కొన్నారు. మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా.. దిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆయా చోట్ల రెండు సీట్లు వస్తాయి. దీనివల్ల సభ్యులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. ఇన్నాళ్లపాటు సీట్లు సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే అని కాంగ్రెస్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలని అన్నారు. ఉత్తరాది.. దక్షిణాది.. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. దేశమంతా ఒక్కటే. ఉత్తర, దక్షిణ బేధాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు. దక్షిణమే కాదు.. కేంద్రపాలిత ప్రాంతాలకు సైతం దేశంపై అంతే అధికారం ఉంటుంది. ప్రాంతాలకు అతీతంగా ఈ సభలోని సభ్యులందరికీ సమాన అధికారం ఉంటుందని అమిత్ షా పేర్కొన్నారు. మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50శాతం పెంచుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా బదులిస్తూ.. 50శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకొని వస్తామని.. బిల్లుకు మద్దతిస్తారేమో చెప్పాలని అమిత్ షా స్పష్టం చేశారు. కూటమి లక్ష్యంగా ఘాటైన విమర్శలు చేశారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక నిర్ణయాన్ని 'ఇండి' కూటమి సభ్యులు వ్యతిరేకించడం విచారకరమని అమిత్ షా అన్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు ఇవ్వకుండా అడ్డుకోవడం ఎందుకని అమిత్ షా కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల్ని ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన మూడు బిల్లులకు మహిళా రిజర్వేషన్ల బిల్లుతో విడదీయలేని సంబంధం ఉందని ఆయన వివరించారు. ఈ ప్రక్రియ అంతా ఒక పద్ధతి ప్రకారం సాగుతోందని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకించడం అంటే.. ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపును వ్యతిరేకించడమేనని అమిత్ షా అన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వ్‌డ్ సీట్ల సంఖ్య పెరగాలంటే పునర్విభజన అనివార్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని, ప్రజాస్వామ్యబద్ధంగా అందరికీ సమాన ప్రాతినిధ్యం దక్కాలంటే పునర్విభజన అవసరమని అమిత్ షా నొక్కి చెప్పారు.

# ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది. కాగా.. హోర్ముజ్ జలసంధి ద్వారా రోజుకు సుమారు 20 శాతం ప్రపంచ క్రూడాయిల్ సరఫరా అవుతుందన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నంత వరకు హర్మూజ్ జలసంధి తెరిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య 10 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు. అమెరికా-ఇరాన్ మధ్య శాశ్వత శాంతి ఒప్పందం కుదిరేందుకు లెబనాన్-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ అంగీకారం అంశం దోహదపడే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించిందని అమెరికా అధ్యక్షుడ డొనాల్డ్ ట్రంప్ కూడా తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొన్నారు. దీంతో పూర్తిస్థాయిలో నౌకల రాకపోకలు కొనసాగను న్నాయని తెలిపారు. ఇరాన్ ప్రకటనతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 8 శాతం మేర క్షీణించి 90 డాలర్లకు చేరింది. డబ్ల్యూటీఐ మే నెల కాంట్రాక్ట్ 9.8 శాతం క్షీణించి బ్యారెల్ ధర 85 డాలర్లకు చేరువైంది.

# రేవంత్‌పై విసుగు!

(మొదటి పేజీ తరువాయి)

తమకేం సంబంధం అన్నట్లుగా ఉంటున్నారట. సీఎం రేవంత్‌రెడ్డిని టార్గెట్ చేస్తుంటే సీనియర్ మంత్రులు కూడా సైలెంట్‌గా ఉంటున్నారట. ఇక ఎమ్మెల్యేల తీరు ఇంకా వేరు అన్నట్లుగా ఉందట పరిస్థితి. ఏదైనా పనిమీద ఎమ్మెల్యేలు..మంత్రుల దగ్గరకు వెళ్తే గంటల తరబడి వెయిట్ చేయిస్తున్నారట. కనీసం ఎమ్మెల్యేలమనే మర్యాద కూడా ఇవ్వట్లేదట. ముగ్గురు, నలుగురు మంత్రులైతే..ఎమ్మెల్యేలు టైమ్ అడిగితే..కూడా బిజీగా ఉన్నామని.. ఫోన్లు చేస్తే లిఫ్ట్ చేయట్లేదట. దీంతో అసంతృప్తితో రగిలిపోతున్న శాసనసభ్యులు సందు చూసి సైలెంట్‌గా ఉండిపోతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

**మంత్రులపై ఆరోపణలతో సంబరం..**

కొందరు అమాత్యుల తీరుపై విసుగొచ్చి ఒకరిద్దరు ఎమ్మెల్యేలు బహిరంగంగానే విమర్శలు ఎక్కుపెడుతున్నారు. అసెంబ్లీ వేదికగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. ఖమ్మం జిల్లా మంత్రుల తీరుపై విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యేలుగా తాము లేకపోతే..మీకు ఆ సీట్లు, గౌరవం ఉండదని ఘాటుగా హెచ్చరించారు. మరో ఎమ్మెల్యే పార్టీ ఫిరాయించి వచ్చిన బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కూడా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మంత్రులకు ఫోన్లు చేస్తే కూడా లిఫ్ట్ చేయడం లేదని.. అసలు ఇంతకీ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఛాన్స్ దొరికిన ప్రతీసారి ఎమ్మెల్యేలంతా..మంత్రుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సందు అనుకుని..మంత్రులపై ఎలాంటి ఆరోపణలు



వచ్చినా..అపోజిషన్ ఎంత స్ట్రాంగ్‌గా విమర్శించినా కౌంటర్ ఇచ్చేందుకు ఎమ్మెల్యేలు ముందుకు రావట్లేదట. పైగా ప్రతిపక్షాలు మంత్రులపై ఎక్కుపెడుతున్న బాణాలను చూసి సంబరపడిపోతున్నారట. కొందరు మంత్రుల శాఖల్లో అవినీతి అంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తోంది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహలపై కారు పార్టీ గట్టిగానే ఆరోపణలు చేస్తోంది. వారి వారి శాఖల్లో జరిగే అంశాలపై అవినీతి ఆరోపణలు గుప్పిస్తోంది. అయితే తమపై వచ్చిన ఆరోపణలకే తామే సమాధానం చెప్పుకొనే పరిస్థితి మంత్రులకు ఏర్పడిందట. ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా..అమాత్యులను వెనకేసుకురావడం లేదనే చర్చ బలంగా జరుగుతోంది. పైగా మంత్రులు ఫోన్లు చేసి రెస్పాండ్ కావాలని చెప్పినా..ఎమ్మెల్యేలు..పార్టీ నేతలు లైట్ తీసుకుంటున్నారట.

**మొహమాటానికి మీడియా సమావేశాలు..**

మంత్రులు మరీ ప్రెజర్ చేస్తే..ఒకరిద్దరు నేతలు మొహమాటానికి అలా మీడియా ముందుకు వచ్చి మమ అనిపిస్తున్నారట. పైగా మంత్రులపై ప్రతిపక్ష బీ.ఆర్.ఎస్ నేతలు ఆరోపణలు చేస్తుంటే..బాగైంది అన్నట్లుగా లోలోన నవ్వుకుంటున్నారట. గతంలో సీఎంపై బీఆర్ఎస్ చేసిన విమర్శలను మంత్రులు కౌంటర్ ఇవ్వకపోగా..ఇప్పుడు మంత్రులపై వచ్చిన అలిగేషన్స్‌కు ఎమ్మెల్యేలు రెస్పాండ్ కావట్లేదట. దీంతో సీఎం విషయంలో మంత్రులు అలా..అమాత్యులపై ఆరోపణల ఎపిసోడ్‌లో ఎమ్మెల్యేలు ఇలా..క్యా సీన్ హై అంటూ..హస్తం పార్టీ లీడర్లే జోకులు వేసుకుంటున్నారట.దీంతో మంత్రుల పరిస్థితి చాలా చిత్రంగా తయారైందట. అత్త తిట్టిన దాని కంటే తోడి కోడలు నవ్విందనే సామెత లాగా మంత్రుల తెగ ఫీలైపోతున్నారట. ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తున్న విమర్శల కంటే..సొంత పార్టీ నేతలు తమకు అండగా నిలవట్లేదన్న బాధే వారిలో ఎక్కువైందట. సీఎం వర్సెస్ మంత్రులు..మంత్రులు వర్సెస్ ఎమ్మెల్యేల ఎపిసోడ్‌ను హస్తం పెద్దలు ఎలా సెట్ చేస్తారో చూడాలి.

# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ ప్రక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమైన 326 ఓట్లను ఎన్డీఏ సాధించలేకపోయింది. దీంతో మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ప్రధాని మోదీ మనస్సాక్షిగా ఓటేయాలని పిలుపునిచ్చినా విపక్ష కూటమి తన బలిమిని చాటింది. ఒక్కరు కూడా అనుకూలంగా కలసి రాలేదు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 540. అంటే బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 360 మంది మద్దతు కావాలి. అధికార ఎన్డీఏ కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. అందువల్ల మరో 68 మంది మద్దతు అవసరం. మరోవైపు విపక్షాల బలం 233. వీరు కాకుండా స్వతంత్రులు, తటస్థ పార్టీలకు చెందిన వారు కలిసి 15 మంది ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే బిల్లు గట్టెక్కే అవకాశం ఉందని అధికార ఎన్డీఏ భావించింది. సాయంత్రం 6 గంటలకు లోక్‌సభలో హోం మంత్రి అమిత్‌షా ప్రసంగించాక, ఈ బిల్లులపై ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ప్రధాని మోదీ కూడా సభలోనే ఉన్నారు. ఓటింగ్ అనంతరం కిరణ్ రిజిజు ప్రకటన చేశారు. దీంతో సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్ల ప్రకటించారు.

# వంగవీటి రాధాకు పిలుపు!

రాధాకృష్ణ సమావేశం అనంతరం ఆనందంగా కనిపించారు. దీంతో రాధాకృష్ణకు పదవి ఖాయం అయిందని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ఆయన అభిమానుల్లో ఇదే అంతర్గతంగా చర్చకు దారితీస్తోంది. ఈసారి పదవి ఖాయమని తెలుస్తోంది.

**పదవి వచ్చినట్టే వచ్చి..**

మొన్నటి ఎన్నికల్లో కూటమి గెలిచింది. దీంతో వంగవీటి రాధాకృష్ణకు పదవి ఖాయమని ప్రచారం నడిచింది. అయితే ఎమ్మెల్సీ తో పాటు రాజ్యసభ పదవులు ఎంపిక సమయంలో రాధాకృష్ణ పేరు ప్రముఖంగా వినిపిస్తూ వచ్చింది. కానీ చివరి నిమిషంలో ఆ పేరు కనిపించకుండా పోయేది. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల్లో సైతం రాధాకృష్ణకు న్యాయం చేయలేదు. దీంతో రాధాకృష్ణ తీవ్ర మనస్తాపంతో ఉన్నట్లు ప్రచారం సాగింది. ఒకానొక దశలో రాధాకృష్ణకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి పిలుపు వచ్చినట్లు కూడా టాక్ నడిచింది. ఈ తరుణంలో చంద్రబాబు ప్రత్యేకంగా రాధాకృష్ణను పిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఎమ్మెల్సీ కానీ.. రాజ్యసభ పదవి గాని ఇస్తానని.. సిద్ధంగా ఉండాలని చంద్రబాబు చెప్పినట్లు సమాచారం.

**కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ..**

కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వంగవీటి రాధాకృష్ణ. 1988లో ఆయన తండ్రి వంగవీటి మోహన్ రంగా హత్యకు గురయ్యారు. అప్పటికి రాధాకృష్ణ వయసులో చిన్నవాడు. అయితే 2003లో రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర సమయంలో రాధాకృష్ణ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. ఆ సమయంలో పిలిచి మరీ పార్టీలో చేర్చుకున్నారు రాజశేఖర్ రెడ్డి. అలా 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయవాడ నుంచి పోటీ చేసి గెలిచారు రాధాకృష్ణ. చిన్న వయసులోనే అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2009లో తప్పటడుగులు వేసి ప్రజారాజ్యం పార్టీలో చేరి పోటీ చేశారు రాధాకృష్ణ. ఆ ఎన్నికల్లో ఓటమి తప్పలేదు. తరువాత 2014 ఎన్నికలకు ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరి మరోసారి విజయవాడ నుంచి బరిలో దిగారు. ఆ ఎన్నికల్లో సైతం ఓడిపోయారు. అయితే 2019 ఎన్నికల్లో అసెంబ్లీ టికెట్ ఇచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి విముఖత చూపించారు. దీంతో మనస్థాపానికి గురైన రాధాకృష్ణ తెలుగుదేశం పార్టీలో చేరారు. 2019 ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున ప్రచారం చేశారు. కానీ ఆ పార్టీ అధికారంలోకి రాలేదు. అయినా సరే అదే పార్టీలో కొనసాగుతూ 2024 ఎన్నికల్లో కూడా ప్రచారం చేశారు. కూటమి అధికారంలోకి రావడంతో రాధాకృష్ణకు పదవి ఖాయమని ప్రచారం సాగింది. ఇన్నాళ్లకు ఆయనకు పదవి దక్కే అవకాశం ఉంది.

**కాపులే లక్ష్యం..**

ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాపులను టార్గెట్ చేసుకుంది. దూరమైన వర్గాల్లో కాపులు ఒకరు. ఇటువంటి తరుణంలో కూటమి జాగ్రత్త పడినట్లు కనిపిస్తోంది. కాపుల ఆశా కిరణం గా ఉన్న వంగవీటి కుటుంబ సేవలను వినియోగించుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. అందుకే సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా రాధాకృష్ణను పిలిపించుకున్నట్లు తెలుస్తోంది. రాధాకృష్ణను ఎమ్మెల్సీగా చేసి మంత్రివర్గంలోకి తీసుకోవడం ఒక ఎత్తు అయితే.. రాజ్యసభ పదవి ఇచ్చి కేంద్ర రాజకీయాల్లోకి పంపడం మరో ఎత్తు. అలా రాధాకృష్ణకు రాజకీయ పదోన్నతి కల్పించి కాపులను మరోసారి మద్దతుదారులుగా ఉంచుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ విషయంలో పవన్ ఆలోచన కూడా అలానే ఉన్నట్లు సమాచారం. మొత్తానికి అయితే వంగవీటి రాధాకృష్ణకు ఎట్టకేలకు పదవి లభిస్తుండడంతో ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## పదేళ్లు అధికారంలో ప్రజలను ఎందుకు కలవలేదు

ఎందుకు ప్రజల్లోకి పోలేదని నిలదీశారు.ప్రజా సమస్యలను పరిష్కరించేది అధికార పార్టీనేనని.. అందుకే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశానని కవిత తెలిపారు. ఆయా సమస్యల ఆధారంగా బీఆర్ఎస్‌పైన కూడా మాట్లాడుతానని అన్నారు. పరిగిలో రైతు దీక్షకు మద్దతు ఇచ్చేందుకు వెళ్తున్నానని చెప్పి.. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ అయ్యారని తెలిపారు. ఆ సమయంలో హరీశ్‌రావు ఫోన్ చేస్తే పోలీసులు ఆయన ఇంటికి వచ్చి హౌస్ అరెస్ట్ చేశారని విమర్శించారు. హరీశ్‌రావు పరిగిదాకా కూడా పోలేదని ఎద్దేవా చేశారు. తాము పరిగి వెళ్లి రైతులకు మద్దతుగా దీక్షలో పాల్గొన్నామని స్పష్టం చేశారు. పోలీసులు తమను అరెస్టు చేశారని.. రైతులకు మద్దతుగా తాము నిలిచామని తెలిపారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఏ విధంగానైతే పోరాటం చేశామో...అదే విధంగా పరిగిలో కూడా పోరాటం చేశానని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా పోరాటం చేస్తానని కవిత పేర్కొన్నారు. తెలంగాణలో అన్నివర్గాలకు అధికారం రావాలన్నదే తన ధ్యేయమని వ్యాఖ్యానించారు. అందరికీ అధికారమని మాట్లాడుతారని.. దీనిని ఆచరణలోకి తీసుకురావాలని తాను ప్రారంభించాకే తనకు కష్టాలు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి పెట్టబోయే పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ మద్దతు ఇచ్చారని తెలిపారు. శుక్రవారం జాగృతి కార్యాలయంలో కవితను పలువురు కలిశారు. ఆమెను కలిసిన వారిలో సీపీయూఎస్ఐ కేంద్ర కమిటీ కార్యదర్శి కోదండం, రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, దళిత బహుజన రాజ్యాధికార కన్వీనర్ గుడిపల్లి రవన్న, మారోజు వీరన్న సహచరులు కిషన్ నాయక్ సహా పలువురు నాయకులు ఉన్నారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. ప్రతి కష్టాన్ని పాఠంగా భావిస్తూ.. సామాజిక తెలంగాణ సాధించే వరకు పోరాటం చేస్తానని కవిత స్పష్టం చేశారు. సర్వోదయ తెలంగాణ తన లక్ష్యమని.. అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మారోజు వీరన్న అనుచరుల మద్దతు ఎంతో శక్తిని ఇస్తుందని అన్నారు. తమతో మారోజు వీరన్న అనుచరులు కలవటమంటే ఇక తమను ఆపే శక్తే లేదని పేర్కొన్నారు. ఏదైనా శని ఉంటే.. అది తొలగిపోవడం కోసమే తాను వారణాసి వెళ్లి పూజలు చేశానని ప్రస్తావించారు.

# విపక్షాల తీరుపై మహిళా ఎంపిల ఆందోళన

## నిరసనగా పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన

న్యూఢిల్లీ,ఏప్రిల్17(ఆర్ఎన్ఎ): మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం అత్యంత దారుణమని బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఇదొక చీకటి రోజని, బిల్లును వ్యతిరేకించిన వారికి చీకటి రోజులు దగ్గర పడ్డట్టేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో మహిళా ఎంపిలు ఆందోళనకు దిగారు. విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డారు. మహిళలకు రిజర్వేషన్లు రాకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన సంగతి తెలిసిందే. ఓటింగ్ పక్రియలో 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 మంది ఓటు వేశారు. దీంతో మెజారిటీకి అవసరమైన 352 మంది సభ్యుల బలం లేకపోవడంతో బిల్లు వీగిపోయినట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.దీంతో డీలిమిటేషన్ బిల్లు-2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు-2026ను వెనక్కి తీసుకున్నట్టు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోవటంపై డీకే అరుణ మాట్లాడుతూ.. ' రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని ప్రధాని మోదీ సభా వేదికగా వివరించారు. మహిళా రిజర్వేషన్ల పట్ల ఇండియా కూటమికి చెందిన వారికి చిత్తశుద్ధి లేదు. గ్రామాల్లో కాంగ్రెస్ దాని మిత్రపక్షాల వైఖరిని ప్రజలకు వివరిస్తాం. రాజకీయ లబ్ది కోసమే మహిళలను వాడుకుంటున్నారు' అంటూ మండిపడ్డారు.






# ఢిల్లీపై పోరాడి గెలిచాం

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీని తమిళనాడు ఓడించింది: తమిళనాడు పోరాడింది, తమిళనాడు గెలిచింది అని శుక్రవారం స్టాలిన్ ప్రకటించారు. దక్షిణాది ఐక్యంగా నిలిచి తమ గళాన్ని వినిపించడంతో ప్రజాస్వామ్యం విజయం సాధించిందని ఆయన అన్నారు.ఇది ట్రైలర్ మాత్రమేనని, వచ్చే ఎన్నికల్లోనూ విజయం తమదేనని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును వేరే చేసి లోక్‌సభలో ఆమోదించే అవకాశం ఉన్నప్పటికీ కేంద్రం అలా చేయలేదని, దీన్ని మహిళలు గమనిస్తున్నారని స్టాలిన్ చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ప్రతిని తాను దగ్ధం చేస్తున్న ఫొటోను సోషల్ మీడియాలో స్టాలిన్ పోస్టు చేశారు.పార్లమెంట్‌లో బిల్లు వీగిపోయిన వెంటనే డీఎంకే నాయకులు స్వీట్లు పంచుతూ బాణసంచా కాల్చి తమ ఆనందం ప్రకటించారు. ఆ అహంకారానికి మద్దతిచ్చే బానిసలతోపాటు ఢిల్లీ అహంకారాన్ని ఏప్రిల్ 23న (అసెంబ్లీ ఎన్నికల పోలింగ్) ఓడిస్తామని స్టాలిన్ చెప్పారు. ఐక్యంగా నిలిచిన విపక్ష పార్టీలన్నిటికీ నా హృదయపూర్వక అభినందనలు అని ఓ ప్రకటనలో స్టాలిన్ పేర్కొన్నారు.

# విమానాశ్రయ పరిధిలో నాయిస్ జోన్ ఎత్తివేత

హైదరాబాద్:హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి విమానాశ్రయాల పరిసరాల్లో భవన నిర్మాణాలపై ఉన్న ఆంక్షలను సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012లో మార్పులు చేస్తూ జీవోఎంఎస్ నంబర్ 168 ద్వారా సవరణలను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ విమానాశ్రయాల పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు సంబంధించి కీలక ఉత్తర్వులను జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్ నాయిస్ జోన్ నిబంధనలలో మార్పులు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. ఃమానాల రాకపోకల వల్ల కలిగే శబ్ద కాలుష్యం దృష్ట్యా, గతంలో నిర్మాణాలపై కఠినమైన నియంత్రణలు ఉండేవి. అయితే, మారుతున్న పట్టణాభివృద్ధి అవసరాలు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాయిస్ జోన్ ప్రభావిత ప్రాంతాల్లో నిర్మాణ అనుమతులపై ప్రభుత్వం ఇప్పుడు మరింత స్పష్టతనిచ్చింది. నాయిస్ జోన్ కిందకు వచ్చే ప్రాంతాల్లో భవనాల ఎత్తు, రకానికి సంబంధించి గతంలో ఉన్న కొన్ని అడ్డంకులను తొలగించారు. విమానాల శబ్దం వల్ల నివాసితులకు ఇబ్బంది కలగకుండా, భవన నిర్మాణంలో ధ్వని నిరోధక ప్రమాణాలను పాటించడాన్ని తప్పనిసరి చేసే అవకాశం ఉంది. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, రియల్ ఎస్టేట్ వృద్ధికి ఆటంకం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏయే ప్రాంతాల్లో ఎలాంటి భవనాలు నిర్మించవచ్చో స్పష్టమైన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ ఉత్తర్వుల వల్ల ఎయిర్‌పోర్ట్ సమీపంలోని ప్రాంతాల్లో భూముల విలువ పెరగడంతో పాటు, నిర్మాణ రంగంలో పారదర్శకత పెరుగుతుంది. నిబంధనల్లో స్పష్టత రావడం వల్ల మున్సిపల్ అధికారుల వద్ద ప్లాన్ అప్రూవల్స్ త్వరగా పొందే అవకాశం ఉంది. గతంలో నాయిస్ జోన్ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టాలన్నా అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యేవి. తాజా సవరణలతో ఆ సమస్యలు తొలగిపోనున్నాయి. శంషాబాద్, పరిసర ప్రాంతాల్లో కొత్త వెంచర్లు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి ఈ జీవో మార్గం సుగమం చేస్తుంది. విమానాశ్రయ పరిసరాల నియంత్రణ, పౌర భద్రతను సమన్వయం చేస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పట్టణీకరణ వేగంగా జరుగుతున్న తరుణంలో, ఇలాంటి సవరణలు నగరం అన్ని వైపులా విస్తరించడానికి దోహదపడతాయి. భవన యజమానులు, డెవలపర్లు ఈ కొత్త జీవో ప్రకారం తమ నిర్మాణ ప్రణాళికలను రూపొందించుకోవాలని అధికారులు సూచించారు.

# బాధ్యతారహితంగా రాహుల్ ప్రసంగం

## వైద్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ ఆగ్రహం

విజయవాడ: నారీ శక్తీ వందనం బిల్లుపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అత్యంత బాధ్యతారహితంగా మాట్లాడారని ఏపీ వైద్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారిత బిల్లుపై, మహిళల అభివృద్ధి గురించి మాట్లాడమంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అవహేళనగా మాట్లాడారని ధ్వజమెత్తారు. ఒక దేశ ప్రధానిని పట్టుకుని జాదూఘర్, ఓ మ్యాజిషన్ అని, ఓ సైనిక శక్తిని అవహేళన చేసేలా రాహుల్ గాంధీ మాట్లాడారని.. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ.. మోదీపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలందరికీ రాహుల్ ఫ్రస్టేషన్ అనేది తేటతెల్లమవుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ విమర్శించారు. ఓ ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన అర్హతలు రాహుల్ గాంధీకి ఏమాత్రం లేవని ఎద్దేవా చేశారు. దేశ ప్రధాని మోదీ డెసిషన్, లీడర్ షిప్‌ని ప్రజలందరూ చూశారని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి కళ్లముందు కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయంగా భారతదేశానికి ఖ్యాతి తీసుకొచ్చేలా ప్రధాని మోదీ చర్యలు చేపట్టారని ఉద్ఘాటించారు. మన సైనిక శక్తిని, దేశ భద్రతను అవమానించే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడటం అత్యంత హేయమని ఆగ్రహించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పేలా ప్రధాని మోదీ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని ప్రస్తావించారు. సైనికుల బలం మన దేశ భద్రత సత్తా ఏంటో తెలిసి పాకిస్థాన్ కూడా తమపై దాడులు జరిగాయని ఒప్పుకుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. అలాంటి దేశ భద్రతపై, సైనికులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఏ శక్తివంతమైన దేశానికి మన దేశం తీసిపోకుండా చేశారని చెప్పారు. నల్లధనాన్ని కట్టడి చేసినందుకు దేశ ప్రజలందరూ స్వాగతించారని అన్నారు. ప్రజల విజ్ఞతను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారా..? అని దుయ్యబట్టారు. ఎవరి హయాంలో ఎలా పాలనా సాగిందో ప్రజలందరూ మర్చిపోలేదని చెప్పారు. 2జీ స్కాం దగ్గర నుంచి కోల్ స్కాం వరకు లక్షల కోట్లు ఏవిధంగా దోచుకున్నారో అందరికీ తెలుసునని అన్నారు.

# బిజెపి గూటికి మల్లారెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పనుందా? కమలం పార్టీలో చేరుతుందా? వచ్చే ఎన్నికల్లో మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి బిజెపి తరఫున పోటీ చేస్తారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈనెల 20న కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన రాజకీయ కురువృద్ధుడు జీవన్ రెడ్డి గులాబీ పార్టీలో చేరనున్న సంగతి తెలిసిందే. కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది బిఆర్ఎస్. కానీ ఆ ఉత్సాహాన్ని నీరుగార్చుతూ మల్లారెడ్డి ప్రధాని మోదీ తో సమావేశం అయ్యారు. గులాబీ పార్టీలో సెగలు పుట్టిస్తున్నారు.



**అత్యవసర భేటీ..**

మల్లారెడ్డి తన కోడలు ప్రీతి రెడ్డిని తీసుకొని ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సాధారణంగా రాజకీయ నాయకులు తమ వారసులను జాతీయస్థాయి నేతలకు పరిచయం చేస్తున్నారంటే.. కచ్చితంగా భవిష్యత్తు ఎన్నికల్లో పోటీకోసమే అని నిర్ధారణకు రావచ్చు. ఇప్పటికే పలుమార్లు ప్రీతి రెడ్డి తనకు ఉన్న రాజకీయ ఆసక్తిని బయటపెట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలని తన కోరికను ఆమె గతంలోనే వ్యక్తపరిచారు.. ప్రధాని మోదీతో భేటీ ద్వారా ఆమెను బిజెపి తరఫున ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దింపే దిశగా మల్లారెడ్డి పావులు కదుపుతున్నట్లు స్పష్టమవుతోంది.

**గులాబీ పార్టీకి ఎదురు దెబ్బ..**

ఒకవేళ తీవ్ర నిర్ణయం దిశగా మల్లారెడ్డి అడుగులు వేస్తే మాత్రం గులాబీ పార్టీకి ఎదురు దెబ్బ పడినట్టే. తెలంగాణలో ఓడిపోయిన తర్వాత గులాబీ పార్టీ డీలా పడింది. సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్ స్థానాల్లో ఓడిపోయాక ఆ పార్టీ పని అయిపోయిందని అంతా భావించారు. అయితే ఇప్పుడిప్పుడే జీవన్ రెడ్డి లాంటి నేతల చేరికతో ఊపు తేవాలని భావిస్తోంది గులాబీ పార్టీ నాయకత్వం. కానీ ఇప్పుడు రాజకీయ భవిష్యత్తు వెతుక్కుంటూ మల్లారెడ్డి లాంటి నేతలు గుడ్ బై చెబితే మాత్రం ఆ పార్టీకి తీరని నష్టం. మల్లారెడ్డికి మేడ్చల్, మల్కాజ్గిరి పరిసర ప్రాంతాల్లో బలమైన ఆర్థిక, సామాజిక పట్టు ఉంది. అటువంటి నేత పార్టీని వీడితే అది గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బిఆర్ఎస్ కు కోలుకోలేని దెబ్బ. అయితే గులాబీ పార్టీ శ్రేణులు మల్లారెడ్డి ప్రధానితో భేటీని మర్యాదపూర్వకం అని చెబుతున్నారు. అదంతా ఉత్త ప్రచారం అని తేల్చేస్తున్నారు.

**బిజెపి ఒత్తిడి..**

ఇంతటి బిజీ షెడ్యూల్లో సైతం ప్రధాని నరేంద్ర మోడీ మల్లారెడ్డిని కలిసేందుకు అవకాశం ఇచ్చారు అంటే తప్పకుండా వేరే ఆలోచన ఉంటుంది. మల్లారెడ్డి వంటి మాస్ ఇమేజ్ ఉన్న నేతల అవసరం ఇప్పుడు బిజెపికి ఉంది. ఆర్థిక వనరులతో పాటు విద్యాసంస్థల నెట్వర్క్ ఉన్న మల్లారెడ్డి కుటుంబం బిజెపిలోకి వస్తే.. అది ఆ పార్టీకి అదనపు బలం. బండి సంజయ్ తో ప్రీతి రెడ్డి గతంలో భేటీ అయ్యారు. ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోడీతో కలిశారు. తద్వారా మల్లారెడ్డి కుటుంబం బిజెపిలో చేరినట్లేనని పొలిటికల్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సహజంగానే ఇది గులాబీ పార్టీలో కలవరం పుట్టించే విషయం.

# చౌటుప్పల్ అభివృద్ధి కోసం మాజీ ఏం ఎల్ ఏ కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నేషనల్హైవే ఆధారిటీ ఆఫ్ ఇండియా రిజినాల్ అధికారిని కలిసిన బిఆర్ఎస్ కార్యకర్తలు

## 4వ వార్డ్ కౌన్సెలర్ ఊదరి యాదయ్య

## ఎలివేటెడ్ పిల్లర్ బ్రిడ్జి తో పాటు బస్టాండ్ వద్ద అండర్‌పాస్‌కు సూచన

**క్రైమ్ మిర్రర్, చౌటుప్పల్ :** మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఈరోజు స్వయంగా ఎన్ హెచ్ ఐ ప్రాంతీయ అధికారిని కలిసి హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులపై కీలక సూచనలు చేశారు. చౌటుప్పల్ పట్టణ అభివృద్ధి మరియు వ్యాపార రంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుత ప్రణాళికలో ఉన్న రీ వాల్స్ మరియు వి యు పి ల స్థానంలో పిలర్లపై ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని లిఖిత పూర్వకంగా వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ పరిధిలో రహదారి పక్కన విస్తృతంగా నివాసాలు, వ్యాపార సంస్థలు ఉన్నాయని తెలిపారు. రీ వాల్స్ వల్ల



నివాస ప్రాంతాలు మరియు వ్యాపారాల మధ్య విభిన్నత ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పిలర్లపై ఎలివేటెడ్ నిర్మాణం చేస్తే పట్టణానికి అనుకూల వాతావరణం, సులభ రవాణా మరియు వ్యాపార కార్యకలాపాలకు మద్దతు లభిస్తుందని వివరించారు.ప్రత్యేకంగా బస్టాండ్ ప్రాంతంలో ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండటాన్ని దృష్టిలో ఉంచుకొని, అక్కడ అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని ఆయన ముఖ్యంగా కోరారు. ఇది ప్రయాణికులకు సురక్షిత మార్గం కల్పించడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే, ప్రజల నుంచి కూడా ఎలివేటెడ్ కారిడార్ మరియు అండర్‌పాస్ ఏర్పాటుకు విస్తృతంగా అభ్యర్థనలు వస్తున్నాయని తెలిపారు. అందువల్ల, చౌటుప్పల్ పట్టణ భాగంలో ఈ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలని నేషనల్ హైవేస్ అథారిటీ అఫ్ ఇండియా అధికారులను కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్,గడ్డం ఇందిరా రాజరత్నం,మాజీ సర్పచ్ దయాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# విషం చిమ్ముతున్న వైసిపి నేతలు

## మండిపడ్డ టిడిపి ఎమ్మెల్యే గౌతు శిరీష

అమరావతి: మహిళా బిల్లు వేళ వైసీపీ డ్రామాలు చేస్తోందని ఎమ్మెల్యే గౌతు శిరీష ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. దేశమంతా మహిళా రిజర్వేషన్ బిల్లుతో సంతోషంగా ఉంటే.. ఏపీలో వైసీపీ నేతలు విషం చిమ్ముతున్నారంటూ మండిపడ్డారు. నిన్నటి వరకు విలన్లుగా ఉన్న జగన్ టీం.. ఇప్పుడు తమ మాటలతో జోకర్లుగా నిరూపించుకుంటున్నారంటూ వ్యాఖ్యానించారు. 2023 ఎన్‌సీఆర్‌బీ నివేదికే జగన్ హయాంలోని అరాచకాలకు సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. జగన్ రెడ్డి పాలనలో దక్షిణాది రాష్ట్రాలన్నింటి కంటే ఏపీలోనే నేరాలు, ఘోరాలు అత్యధికమన్నారు. పెద్ద రాష్ట్రాల కంటే ఏపీలోనే మహిళలపై దాడులు ఎక్కువగా జరిగాయని గణాంకాలు చెబుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. మాజీ మంత్రి విడుదల రజినీ.. టీడీపీపై విమర్శలు చేసే ముందు గత వైసీపీ హయాంలో జరిగిన నేరాల చిట్టా చూడాలని ఎమ్మెల్యే హితవుపలికారు. జగన్ హయాంలో కులాలు, మతాలకు అతీతంగా ప్రతి వర్గం మీద వైసీపీ దమనకాండ సాగించిందని విమర్శించారు. రాజధాని ఆడబిడ్డలను రోడ్ల మీద ఈడ్చిన చరిత్రను ఆంధ్రరాష్ట్రం ఎన్నటికీ మర్చిపోదన్నారు. రాజధాని కోసం స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతులను, ముఖ్యంగా మహిళలను ఐదేళ్లపాటు నరకయాతన పెట్టారని ఆరోపించారు.




# సమస్యలు వెంటనే పరిష్కరించాలని సబ్ కలెక్టర్‌కు ఉద్యోగుల వినతి పత్రం

**పెండింగ్ సమస్యలపై ఉద్యోగుల ఆగ్రహం**

**న్యాయబద్ధ డిమాండ్ల అమలులో ప్రభుత్వం ఆలస్యం**

**భోజన విరామంలో అధికారులకు వినతి పత్రాలు**

**పీఆర్సీ, ఓపీఎస్ పై కీలక డిమాండ్లు**

**ఉద్యోగ భద్రత, బదిలీలపై స్పష్టమైన చర్యలు కావాలి**



**నారాయణఖేడ్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 17:** నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతికి తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత కొన్ని సమస్యలు పరిష్కారం అయినప్పటికీ, ఇంకా అనేక సమస్యలు అలాగే ఉన్నాయని పేర్కొన్నారు. పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సరైన స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి. లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా భోజన విరామ సమయంలో ఆర్డీఓలు, తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు. ప్రధాన డిమాండ్లు జూన్ 2 నాటికి పీఆర్సీ అమలు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్, హెల్త్ కార్డులు, సీపీఎస్ రద్దు -- ఓపీఎస్ పునరుద్ధరణ, 2004 కు ముందు నోటిఫికేషన్ ఉద్యోగులకు ఓపీఎస్, పెండింగ్ డీఏల విడుదల, వీఆర్ఏల సమస్యల పరిష్కారం, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కార్పొరేషన్, సాధారణ బదిలీలు చేపట్టాలి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హసీనా బేగం, తపస్ రాష్ట్ర బాధ్యులు చంద్రశేఖర్, జిల్లా బాధ్యులు చంద్రకాంత్, వినయ్, రతన్, కిరణ్, జగదీశ్, రంజిత్, రవి తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నిరసన

**కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దగ్ధం**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గురువారం పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ పై చేసిన అనుచిత వాఖ్యలకి నిరసనగా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవదాసు మాట్లాడుతూ ఎందరో అమరుల ప్రాణత్యాగాలను చూసి చలించిపోయిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర సహకారాన్ని నెరవేరిస్తే బిజెపి ఎంపీ తేజస్వి సూర్య అవమానకరంగా మాట్లాడడం యావత్ తెలంగాణ ప్రజలను అవమానించినట్లేనని వెంటనే ఎంపీ బహిరంగ క్షమాపణ చెప్పాలని అలాగే పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్, బొబ్బలి సందీప రాంరెడ్డి, కుక్కల మోహన్,గాలి యాదమ్మ లింగయ్య, నాయకులు పందిరి రమేష్,గుండెబోయిన సైదులు,కోనేటి కృష్ణ,బొబ్బలి రాంరెడ్డి,దేశపాక రాజేష్,శిలివేరు శేఖర్, బూరుగు కృష్ణయ్య,రుద్రారపు లింగస్వామి, జంపాల వెంకన్న, దాసరి నరసింహ,శ్రీకాంత్ చారి ,తదితరులు పాల్గొన్నారు

## భారతినగర్ అభివృద్ధిపై కమిషనర్‌తో మాజీ కార్పొరేటర్ సింధు చర్చలు



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 17:** భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి శుక్రవారం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ని కలిసి పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భారతినగర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. అలాగే బాంబే కాలనీ కమ్యూనిటీ హాల్‌కు ధర నిర్ణయించడంతో పాటు, ఎంఎంటీఎస్ నుంచి అన్నమయ్య ఎన్‌క్లేవ్ వరకు బీటీ రోడ్ నిర్మాణానికి అవసరమైన బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా భారతినగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ పనులను త్వరితగతిన ప్రాసెస్ చేసి సంబంధిత శాఖకు పంపించాలని కోరారు. ఓల్డ్ ఎంఐజీ కాలనీలో స్పోర్ట్స్ ఫైల్‌కు బడ్జెట్ కేటాయించి టెండర్ ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా అభ్యర్థించారు. ఇప్పటికే కొనసాగుతున్న అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కూడా ఆమె సూచించారు. ఈ అంశాలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ సృజన హామీ ఇచ్చినట్లు సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు.

## జిల్లాలో జనగణన ప్రారంభ దశ శిక్షణ తరగతులు ప్రారంభం

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**



**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 17,క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి జిల్లాలో జిల్లాలో ఏప్రిల్ 18 నుండి జనగణన మొదటి దశకు సంబంధించిన శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయని జిల్లా ప్రధాన జిల్లా జనగణన అధికారి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ...మొదటి దశలో భాగంగా మొత్తం 13 ఛార్జ్ లెవెల్ కేంద్రాలలో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. ఏప్రిల్ 18, 20, 21 తేదీలలో ఈ శిక్షణ తరగతులు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా ప్రతి కేంద్రంలో ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధి విధానాలు, బాధ్యతలు మరియు సాంకేతిక అంశాలపై వారికి అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. శిక్షణకు హాజరయ్యే సిబ్బంది సమయానికి హాజరై, అందిస్తున్న మార్గదర్శకాలను అవగాహన చేసుకొని కచ్చితంగా పాటించాలని సూచించారు. జనగణన విధుల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పారదర్శకంగా సెన్సెస్ నిర్వహించాలని సూచించారు.

## రబి-యాసంగి ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలి: అదనపు కలెక్టర్ మాధురి






**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 17:** జిల్లాలో రబి-యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మాధురి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఏపీఎంలు, ప్యాక్స్ సెక్రటరీలు, వ్యవసాయ అధికారులు, పీపీసీ, ఐకేపీ సెంటర్ల ఇన్‌చార్జిలు, తూనికలు కొలతల శాఖ, రవాణా శాఖ, సహకార శాఖ అధికారులు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 2025-26 రబీ సీజన్‌లో జిల్లాలో సుమారు 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇందులో 2 లక్షల మెట్రిక్ టన్నులు దొడ్డురకం, 20 వేల మెట్రిక్ టన్నులు సన్నరకం ధాన్యం ఉంటాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం గ్రేడ్-ఏ ధాన్యం క్వింటాల్‌కు ?2,389, కామన్ రకం క్వింటాల్‌కు ?2,369, సన్నరకం ధాన్యం క్వింటాల్‌కు ?2,389, ?500 బోనస్ తో కలిపి ?2,889, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

జిల్లాలో మొత్తం 226 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఐకేపీ ఆధ్వర్యంలో-97, ప్యాక్స్ ఆధ్వర్యంలో-97,డీసీఎంఎస్ ఆధ్వర్యంలో-31, ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో-1 ప్రతి కేంద్రంలో తార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలు, తేమ కొలిచే మీటర్లు వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం రవాణా విషయంలో, సెంటర్ నిర్వాహకులు సూచించిన రైస్ మిల్లర్లకే లారీల ద్వారా తరలించాలని, సొంత వాహనాలు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. గత లోటుపాట్లను సరిచేసుకుని ఈసారి పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని అన్నారు. ఆన్‌లైన్ ట్యాబ్ నమోదు ప్రక్రియలో ఆలస్యం లేకుండా చూసుకోవాలని, రైతులకు సీరియల్ నంబర్లు కేటాయించాలని సూచించారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం రక్షణ బాధ్యత సెంటర్ ఇన్‌చార్జిలదేనని హెచ్చరించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ, తేమ పరీక్షలు, గన్ని బ్యాగుల సరఫరా వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, పీడీ డిఆర్డిఏ జ్యోతి, జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో అరైవ్,అలైవ్ రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమం




**ఎల్బీనగర్ ఏప్రిల్ 17 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** శుక్రవారం రోజు వనస్థలిపురంలోని కమలానగర్ కమ్యూనిటీ హాల్లో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో భాగంగా అరైవ్,అలైవ్ కార్యక్రమాన్ని వనస్థలిపురం పోలీసులు నిర్వహించారు. ఇందులో రోడ్డు యాక్సిడెంట్ లో గోల్డెన్ హౌర్ దాని ప్రాముఖ్యత గురించి హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం గురించి, డ్రంకెన్ డ్రైవింగ్ ప్రమాదాల గురించి, సెల్ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ అలాగే ఇతర ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ అడిషనల్ డిసిపి కోటేశ్వరరావు, వనస్థలిపురం ఇన్స్పెక్టర్ రవిబాబు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సబ్ ఇన్స్పెక్టర్లు, గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ ఆర్థోపెడిక్ డాక్టర్ ఆలం, ప్రగ్మ హాస్పిటల్ డాక్టర్స్ మరియు స్టాఫ్ ఇతర నాయకులు, కమలానగర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీకి చెందిన ప్రజలు పాల్గొన్నారు. ఈ రోజు 17.04.26 నాడు ఉదయం కమలానగర్ కమ్యూనిటీ హాల్ నందు =శ్రీుస ాఝుటవీఎ అవగాహన కార్యక్రమంలో భాగంగా Arrive Alivа ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది. ఇందులో రోడ్డు ఆక్సిడెంట్ లో గోల్డెన్ హౌర్, దాని ప్రాముఖ్యత గురించి మరియు హెల్మెట్/ సీట్ బెల్ట్ వాడకం, డ్రంకెన్ డ్రైవింగ్ ప్రమాదాలు, సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ మరియు ఇతర ట్రాఫిక్ రూల్స్ వివరించడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో L. B. Nagar Addl. DCP Koteshwar rao sir, Vanasthalipuram SHO Ravi Babu, Traffic Inspector Srisailam, SIs, >·వర్నమెంట్ ఏరియా హాస్పిటల్ ఆర్థోపెడిక్ డాక్టర్ ఆలం, ప్రగ్మా హాస్పిటల్ డాక్టర్స్ మరియు స్టాఫ్, ఇతర నాయకులు, కమలానగర్ అసోసియేషన్ వారు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రజల అభిప్రాయాలతోనే ఎస్టీపీ ఏర్పాటు: ఎమ్మెల్యే జిఎంఆర్

**ఈ నెల 18న అవగాహన సమావేశం**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 17:** ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే అమీన్పూర్ పరిధిలో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు పై తుది నిర్ణయం తీసుకుంటామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న అమృత్ 2.0 పథకంలో భాగంగా, పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఏడు చెరువుల పరిధిలో సుమారు ?1100 కోట్ల అంచనా వ్యయంతో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నం. 993లో 10 ఎకరాల్లో ప్లాంట్ ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అయితే ఈ ప్లాంట్ వల్ల దుర్వాసన, ఆరోగ్య సమస్యలు వస్తాయని సమీప కాలనీల ప్రజలు తమ ఆందోళన వ్యక్తం చేసినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ నెల 18వ తేదీ శనివారం ఉదయం ప్లాంట్ స్థలంలోనే సంబంధిత శాఖల అధికారులు, కాలనీల ప్రజలతో కలిసి అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేస్తారని తెలిపారు. అవసరమైతే హైదరాబాదులో ఇప్పటికే ఉన్న ఎస్టీపీ ప్లాంట్లను చూపిస్తామని అన్నారు. ప్రజల అభిప్రాయాల ఆధారంగానే ముందుకు సాగుతామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ సమావేశానికి కాలనీల ప్రజలందరూ హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జోగిపేట సబ్ జైల్‌లో ట్రాన్సిట్ హోం పనులపై ఐజీ సమీక్ష



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 17:** సంగారెడ్డి జిల్లా జోగిపేట సబ్ జైల్‌లో ఏర్పాటు చేస్తున్న ట్రాన్సిట్ హోం (విదేశీయుల కేంద్రం)ను ఐజీ ఎం. శ్రీనివాస్ సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులను సమగ్రంగా పరిశీలించిన ఆయన, విదేశీయులకు అనుకూలంగా ఉండే విధంగా నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు. ట్రాన్సిట్ హోంను త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పనులు నాణ్యతతో పాటు నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భనలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, డీసీపీ కృష్ణ చైతన్య, డిఎస్పీ సత్తయ్య గౌడ్, ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరసన ప్రదర్శన

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేత




**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 17, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ, కార్మిక, పెంక్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్రకార్యవర్గం పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయము నందు ఉద్యోగులు భోజన విరామ సమయములో నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిదిగా తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సహ అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా జె.ఏ.సి. చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి హాజరై ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 2023 నుండి రావలసిన రెండవ పి.ఆర్.సి.ని వెంటనే అమలు చేయాలని, మరియు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావలసిన పెన్షన్ బెనిఫిట్స్ మొత్తమును ఏకకాలంలో చెల్లించాలని డిమాండ్ చేసారు. ఇప్పటికే రాష్ట్రంలో పెన్షన్ బెనిఫిట్స్ అందక "80" మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారని ఆవేదన వ్యక్తం చేసారు. సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల యొక్క పెండింగ్లో ఉన్న ఉద్యోగుల 13వేల కోట్ల బిల్లులు మరియు పెండింగ్ లో ఉన్న "5 డి.ఏ."లను కూడా వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో తెలిపిన విధంగా ఉద్యోగులకు ఇచ్చిన అన్ని రకాల డిమాండ్స్ ను అమలు పరిచి ఉద్యోగుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేసారు.అనంతరం జె.ఏ.సి. సెక్రటరీ జనరల్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు భగత్ మాట్లాడుతూ.. ఉద్యోగులకు హామీ ఇచ్చిన హెల్త్ కార్డులను వెంటనే మంజూరి చేయాలని అలాగే కొత్తపెన్షన్ విధానమును సిపిఎస్ ను రద్దుచేస్తూ పాత పెన్షన్ విధానమును యధావిధిగా అమలుచేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో జె.ఏ.సి. డిప్యూటీ సెక్రటరీ జనరల్ అమరెందర్ రెడ్డి, కోచైర్మన్ యాదయ్య , యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు, జె.ఏ.సి. కో చైర్మన్ జగన్మోహన్ ప్రసాద్ , కార్యదర్శి శ్రీనివాస్ , యాదాద్రి భువనగిరి జిల్లా టీఎన్జీవో ఎస్ కోశాధికారి శ్రీకాంత్ , ట్రెస అధ్యక్షులు కృష్ణ,డి.టి.యఫ్. లక్ష్మీనర్సింహ్మా రెడ్డి, వెటర్నరీ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాస్, హస్టర్ వెల్ఫర్ సంఘం అధ్యక్షులు శైలజ , పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు శశికాంత్ ,ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని ఏపిఎం గోదాసు నర్సింహ్మా పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.కార్యక్రమ వివరాలు:(1)ఉప్పలపహాడ్: ఉదయం:8:30.(2)పోతిరెడ్డిపల్లి :ఉదయం: 9:00.(3)పల్లేపహాడ్ :ఉదయం: 9:45.(4)రేగులకుంట :ఉదయం: 10:20.(5)మోదుగుకుంట: ఉదయం:11:10.(6)కాల్వపల్లి : ఉదయం: 11:40.(7)మొరిపిరాల:మధ్యాహ్నం 12:15 లకు జరుగుతుంది అని ఆయాగ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు,గ్రామ మహిళా సంఘం అధ్యక్షులు, కోశాధికారి, ప్రధాన కార్యదర్శి, సంఘాల అధ్యక్షులు, కోశాధికారి, ప్రధాన కార్యదర్శులు మరియు ఆయాగ్రామాల ప్రజలు, రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆత్మకూరు(ఎం)ఏపిఎం గోదాసు నర్సింహ్మా పత్రికలకు విడుదల చేసిన ప్రకటన ద్వారా కోరుతున్నారు.

## గ్యాస్ కోసం ఆందోళన.. సిలిండర్ల అపహరణ

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 17:** మెదక్ జిల్లా శివ్వంపేట్ మండలం దొంతి గ్రామంలో గ్యాస్ సిలిండర్ల కొరత ఉద్రిక్తతకు దారితీసింది. గ్యాస్ బుకింగ్ సమస్యతో సిలిండర్లు అందక ఆగ్రహించిన వినియోగదారులు, పంపిణీకి వచ్చిన భారత్ గ్యాస్ వాహనాన్ని చుట్టుముట్టారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు వాహనం నుంచి మూడు సిలిండర్లను తీసుకెళ్లిన ఘటన కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, రెండు సిలిండర్లను రికవరీ చేశారు. బుకింగ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి గ్యాస్ సరఫరాను మెరుగుపరచాలని డిమాండ్ చేస్తున్నారు.



## ధైర్యం చెప్పాల్సింది తల్లి దండ్రులే...



**క్రైమ్ మిర్రర్ పాలేరు:** నేలకొండపల్లి: పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే, అవి జీవితం కాదని విద్యార్థులు ఖచ్చితంగా గ్రహించాలి. ఒక్కసారి ఫెయిలైనంత మాత్రాన జీవితం ముగిసిపోయినట్లుకాదు . సప్లిమెంటరీ పరీక్షల ద్వారా తిరిగి విజయం సాధించే అవకాశం ఉంది. ఈ విషయాన్ని విద్యార్థులు మర్చిపోకూడదు. ఫెయిల్ అయిన విద్యార్థులకు తల్లిదండ్రులు వెన్నంటి ఉండి ధైర్యం చెప్పాలి. కోపగించడం దీనికి పరిష్కారం కాదు. దాని వల్ల వారు అర్థంలేని నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉంది. ప్రభుత్వం కూడా విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులు పరీక్షల ఒత్తిడి, ఆందోళన లేదా మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నప్పుడు ధైర్యం చెప్పడానికి, కౌన్సెలింగ్ అందించడానికి ప్రభుత్వాలు పలు హెల్ప్‌లైన్ నంబర్లను అందుబాటులో ఉంచాయి. విద్యార్థులు ఈ నంబర్లకు ఫోన్ చేసి ఎటువంటి మొహమాటం లేకుండా తమ సమస్యలను చెప్పుకోవచ్చు.

**ప్రధానమైన హెల్ప్‌లైన్ నంబర్లు:**

- 1800-425-2428: కెరియర్ పేరెంట్స్ మరియు పరీక్షలు భయం పోగొట్టటానికి తొమ్మిదవ తరగతి నుండి పన్నెండవ వ తరగతి విద్యార్థులకు
- 1098: పిల్లలకు అత్యవసర సహాయం కౌన్సిలింగ్ మరియు రక్షణ కోసం 24 గంటలు పనిచేసే ఉచిత నెంబర్
- 14416: ఒత్తిడి ఆందోళన మరియు డిప్రెషన్ తో బాధపడే విద్యార్థులకు 24 గంటలు ఉచిత కౌన్సిలింగ్ సేవలు
- బొడ్డు బాబురావు ఉత్తమ విద్యాసేవా అవార్డు గ్రహీత -- 8187884699


## మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల హర్షం ..

### మహిళా నాయకురాలు దోనేపూడి రమాదేవి..



**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామము అని మియాపూర్ డివిజన్ కి చెందిన ప్రసాద్స్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధురాలు దోనేపూడి రమాదేవి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తి లో సమాన హక్కులు కల్పించి, మహిళలు గౌరవంగా జీవించేలా చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు, అలాగే ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మహిళాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, మహాలక్ష్మి స్కీమ్,ఆరోగ్య లక్ష్మి స్కీమ్,ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్ షిప్, మహాలక్ష్మి ఫైనాన్సియల్ అసిస్టెన్స్, ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన,షీ టీమ్స్, బాలామృతం, మెటర్నిటీ బెనిఫిట్ స్కీమ్, చీఫ్ మినిస్టర్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్, ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్ సపోర్ట్ స్కీమ్, లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. అలాగే చట్ట సభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించడం వలన మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని దోనేపూడి రమాదేవి తెలిపారు. రాబోయే మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని ఆమె తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి భారత పార్లమెంట్ వరకు అన్ని పార్టీలలో అలాగే అన్ని రంగాలలో మహిళల ప్రతిభ మనం చూస్తున్నామని ఆమె అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు అన్ని పార్టీల మద్దతు తప్పక ఉంటుందని ఆమె అన్నారు. పహల్గామ్ తీవ్ర దాడులకు వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూర్ లో ఇండియన్ ఆర్మీ కలనల్ సోఫియా ఖ్యురేషి, ఇండియన్ ఎయిర్ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ లాంటి మహిళా ఆఫీసర్స్ పోరాట పటిమ, ధైర్య సాహసాలు చూసేము. అవకాశం వస్తే మహిళలు కూడా బ్రహ్మాండం గా వారి వారి రంగాలలో రాణిస్తారు అని దోనేపూడి రమాదేవి తెలిపారు. దేశం లోని అన్ని రాజకీయ పార్టీలు మహిళా బిల్లు కి మద్దతు తెలపాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595


## ఉపాధి హామీ కార్మికుల సమస్యలపై జరుగు ధర్నాను జయప్రదం చేయండి: సిర్పంగి స్వామి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



క్రైమ్ మిర్రర్ వలిగొండ:కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి వి బి జి రాంజీ బిల్లు తీసుకువచ్చి ఉపాధి కూలీలకు తీవ్ర నష్టాన్ని చేస్తుందని ఈ బిల్లు కారణంగా కేంద్ర ప్రభుత్వం బాధ్యతల నుండి వైదొలిగి రాష్ట్రా ప్రభుత్వాలు 40 శాతం నిధులు కేటాయించాలని షరతులు విధిస్తూ భవిష్యత్తులో ఈ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తుందని పథకం రక్షణకై ఈనెల 21 న జరుగు ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు.శుక్రవారం మండల పరిధిలో రెడ్ల రేపాక గ్రామంలో ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఉపాధి పనులకు కేవలం 69 వేల కోట్ల కేటాయించి చేతులు దులుపుకుందని దీని కారణంగా కోట్లాదిమంది వ్యవసాయ కూలీలకు పని దొరకడం లేదని గతంలో కొనసాగినటువంటి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించి 200 రోజులు పని కల్పించాలని రోజుకి 800 కూలి ఇవ్వాలని కోరుతూ ఏప్రిల్ 21వ తేదీన వలిగొండ మండల ఉపాధి హామీ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వాలు చేసిన వాగ్దానాల అమలు చేయడంలో పేదల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి12000 ఇస్తానన్న వాగ్దానం అమలు చేయడం లేదు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఇంతవరకు పింఛన్లు పెంచలేదు మహిళలకు 2500 పథకం అమలు చేస్తామని నేటికి నోచుకోలేదు,వ్యవసాయ కార్మికులకు ఉపాధి పని 120 రోజులు నిర్వహిస్తామని రోజు కూలి 400 ఇస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వాగ్దానం నేటికీ అమలు కావడం లేదు,ఉపాధి హామీ కరువు పనుల బిల్లులు జనవరి నుంచి నేటి వరకు మూడు నెలలు దాటిన కూలీలకు డబ్బులు మంజూరు కాలేదు దీని ఫలితంగా పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో అర్ధఆకలితో జీవనం కొనసాగిస్తున్నారు. సమాజానికి ఉత్పత్తి శక్తులుగా ఉన్న వ్యవసాయ కూలీలు వారి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి మరోవైపు కార్పొరేట్ శక్తులకు సంపదని కట్టబెడుతున్నాయి. పోరాడి సాధించుకున్న మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపరిరక్షించుకోవాలని వి బి జి రాంజీ బిల్లు రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆరు గ్యారెంటీ ల వాగ్దానం వ్యవసాయ కూలీలు చేసిన వాగ్దానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు హైమాద్,మల్లమ్మ, లక్ష్మమ్మ,ఎల్లమ్మ,లచ్చయ్య, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్టల కుమార్ తండ్రి పిట్టల సోమయ్య మరణించడంతో వారి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యుని పరామర్శించి 5000/-రూపాయలు ఆర్థికసహాయంఅందించారుతదుపరి గ్రామానికి చెందిన చెవుల నరసింహ చెన్నైలో హాట్ స్ట్రోక్ వల్ల మరణించారు,వారి ప్రార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యుని పరామర్శించిన ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వారి కుటుంబ సభ్యులకి 5000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మర్రిగూడ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**దళారులను నమ్మి మోసపోవద్దు- తహసీల్దార్ జక్కర్తి.**



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల కేంద్రంతో పాటు, యరగండ్లపల్లి, శివన్నగూడెం, ఖుదాష్‌పల్లి గ్రామాలలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో యరగండ్లపల్లిలో, ఎఫ్ఎస్సిఎస్ శివన్నగూడెం బ్యాంకు ఆధ్వర్యంలో, శివన్నగూడెం, ఖుదాబాక్పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన, ఈ కేంద్రాలను మర్రిగూడ తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు, మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్యలు కలిసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం దొడ్డురకం వడ్లకు 2399 మద్దతు ధరను, సన్నరకం వడ్లకు 2499 తో పాటు, అధనంగా 500 బోనస్ అందిస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు, ఎఫ్ఎస్సిఎస్ డైరెక్టర్లు, మాతంగి నర్సింహా, రామావత్ సూర్య, రాపోలు గిరి, వల్లంల సంతోష్, పందుల జంగయ్య, లపంగి నర్సింహా, గుణగంటి నర్సింహ, రమావత్ లక్ష్మణ్, శిరసవాడ బిక్షం, జంగిలి రవి, కాకుళవారం అశోక్ రెడ్డి, జంగిలి శాంతమ్మ మల్లయ్య, వనపర్తి యాదయ్య, ఎలిమినేటి సత్తిరెడ్డి, మాతంగి నవీన్, కొట్టం శ్రీనివాస్, ఎస్కె. నజీర్, సిలువేరు యాదయ్య, బొమ్మిడి దర్శన్, సిర్పంగి శ్రీనివాస్, ముద్దం శ్రీనివాస్, శిరగోని గణేష్, రమావత్ పాండు, దుసరి యాదయ్య, కొంపల్లి గిరి, బిచ్యాల సత్తయ్య, గందు సత్తయ్య, డీలర్స్ ఊరిపాక్క మహేందర్, రవీందర్ రెడ్డి, ఆకారపు శ్రీనివాస్, పోలగోని అబ్బయ్య, ఉడుతల లవకుమార్, గ్యార వెంకటేష్, గ్రామ సెక్రటరీ ఇరిగి శ్రవణ్ కుమార్, ఏఈఓ శ్రీలత, మహిళా సంఘం అధ్యక్షురాలు పులిమామిడి అరుణమ్మ ముత్యం రెడ్డి, ఏపిఎం వెంకటేష్, విఓఏ బొమ్మిడి యాదయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, మహిళా సంఘం సభ్యులు రైతులు పాల్గొన్నారు.

# జూన్ 2 నాటికి పీఆర్సీ అమలు చేయాలి

**TGEJAC డిమాండ్.?దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని గొల్లపల్లి తహసీల్దార్‌కు వినతి...!**



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మండల కేంద్రంలో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల కదలిక. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) ఆధ్వర్యంలో గొల్లపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా మండల, డివిజన్ కేంద్రాల్లో TGEJAC ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం గొల్లపల్లిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యాచరణ చేపట్టినట్లు నాయకులు తెలిపారు.?ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ప్రధాన ?పీఆర్సీ అమలు: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ (PRC)ని కచ్చితంగా అమలు చేయాలి.?పెన్షనర్ల బిల్లులు: పదవీ విరమణ పొందిన (రిటైరైన) ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులన్నీ తక్షణమే క్లియర్ చేయాలి.

**హెల్త్ కార్డులు:** ప్రభుత్వ ఉద్యోగులందరికీ నగదు రహిత వైద్యం అందించేలా హెల్త్ కార్డులను వెంటనే అమలులోకి తీసుకురావాలి.?సీపీఎస్ రద్దు - ఓపీఎస్ పునరుద్ధరణ: సీపీఎస్ (CPS) విధానాన్ని పూర్తిగా రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలి.

**పాత పెన్షన్ వర్తింపు:** 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్నే వర్తింపజేయాలి.డీఏల విడుదల: పెండింగ్ బిల్లులతో పాటుగా, నిలిచిపోయిన డీఏ (డీఏ)లను వెంటనే విడుదల చేయాలి.?వీఆర్ఏల సమస్యలు: గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏ (వీఆర్ఏ)ల సమస్యలను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలి.?ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత: ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి.ఈ కార్యక్రమంలో ఎస్జీటీయూ (SGTU) జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి మహేశ్ గౌడ్, తపస్ (TAPAS) మండల అధ్యక్షుడు బోయిని సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారితో పాటు వివిధ సంఘాల బాధ్యులు కందుకూరి గంగారెడ్డి, బొల్లం ఆంజనేయులు, నరేందర్, సయ్యద్ ఆబిద్, సాగర్, రాజేందర్, గోస్కుల శ్రీను, ప్రశాంత్, శ్రీనివాస్, జమీరుద్దీన్, రమేష్, జ్ఞానేశ్వర్, మండల జీపీఓ (GPO)లు తదితర నాయకులు ఈ వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజాక్ పిలుపు మేరకు శుక్రవారం కుత్బుల్లాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం తమ న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కు అందజేశారు.ఈ సందర్భంగా పిఆర్టీయు,టీఎస్యుటీఎఫ్,ఎస్టీయు సంఘాల మండల నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల అవలంబిస్తున్న జాప్యాన్ని తీవ్రంగా ఖండించారు.ముఖ్యంగా 51% ఫిట్మెంట్తో 2వ పి.ఆర్.సి ని తక్షణమే అమలు చేయాలని,పెండింగ్లో ఉన్న సుమారు ?13,000 కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే పాత పెన్షన్ విధానాన్ని ( వోపిఎస్ ) పునరుద్ధరించాలని,నగదు రహిత వైద్య సేవల కోసం మెరుగైన ఈ విధానాన్ని తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల చైర్మన్ ఎస్.సుభాష్ యాదవ్,కన్వీనర్లు పురుషోత్తం,అంజయ్య లు పాల్గొన్నారు.వారితో పాటు ప్రెస్ సెక్రటరీ త్రివేణి,ట్రెసా స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు సుధాకర్,జిల్లా జాక్టో కన్వీనర్ విఠల్ లు పాల్గొని ప్రసంగించారు.అంతేకాకుండా ఈ నిరసనలో నాయకులు రామవేందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,దస్త్రయ్య,కుమారస్వామి,రత్నం,మల్లికార్జున్,మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.తమ డిమాండ్లు నెరవేరని పక్షంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# హిమోఫిలియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**వ్యాధులపై చైతన్యం పెంచాలి: వైద్య అధికారులు**



**మంచిర్యాల,ఏప్రిల్ 17 క్రైమ్ మిర్రర్):** ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.అనిత ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ సుధాకర్ నాయక్,డాక్టర్ ప్రసాద్, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ పాల్గొన్నారు. హిమోఫిలియా,సికిల్ సెల్ అనీమియా వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ జిల్లాలో ఈ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న వైద్య సేవలను వివరించారు.గర్భిణీలకు పరీక్షలు నిర్వహించడం, వ్యాధులను ముందస్తుగా గుర్తించడం,అవసరమైన మందులు అందించడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు భాస్కర్ రెడ్డి,చందూరి మహేందర్,సీహెచ్ఓలు నామ్ దేవ్,కాకిరాళ్ల,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,స్నేహ ఎన్జీవో సభ్యులు,నర్సింగ్ సిబ్బంది,ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది,సికిల్ సెల్ జిల్లా అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాలనగర్ లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి

**అతివేగమే ప్రమాదానికి కారణం... బాలానగర్ సిఐ నరసింహారాజు**



**బాలానగర్, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపాయి. అతివేగం, అజాగ్రత్త కారణంగా ఓ యువకుడు ప్రాణాలు కోల్పోగా, మరొకరు ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. చార్మినార్, ట్యాంక్ బండ్ చూసి సంతోషంగా ఇంటికి తిరిగి వస్తున్న ముగ్గురు స్నేహితుల ప్రయాణం అర్ధాంతరంగా ముగిసింది. శుక్రవారం తెల్లవారుజామున 3:50 గంటల సమయంలో బోయిన్‌పల్లి - కూకట్‌పల్లి ప్రధాన రహదారిపై ఈ ఘోర ప్రమాదం జరిగింది. సంగారెడ్డి జిల్లా అరుట్ల గ్రామానికి చెందిన చాకలి భరత్ (18) చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో స్నేహితుడు సుభాష్ (19) పరిస్థితి విషమంగా ఉంది. వినీత్ అనే యువకుడు కేటీఎం (కేటీఎం - ౨+15 5928) బైక్‌పై భరత్, సుభాష్‌లను ఎక్కించుకుని అతివేగంగా వస్తుండగా, బీబీఆర్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న మలుపు వద్ద నియంత్రణ కోల్పోయాడు. బైక్ బలంగా డివైడర్‌ను ఢీకొట్టడంతో ముగ్గురూ రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. తలకు, ఛాతీకి తీవ్ర గాయాలవ్వడంతో భరత్ గాంధీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచాడు. మృతుని తండ్రి చాకలి దుర్గేష్ ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. సిఐ నరసింహా రాజు "అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# 'గోల్డెన్ అవర్' ప్రాణ రక్షణలో కీలకం: డీసీపీ భాస్కర్

**మందమర్రి టోల్ ప్లాజా వద్ద అవగాహన సదస్సు**

**సీపీఆర్‌పై ప్రత్యక్ష శిక్షణ**





**మందమర్రి, ఏప్రిల్ 17( క్రైమ్ మిర్రర్):** రోడ్డు ప్రమాదాల్లో తొలి గంట 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమని,ఈ సమయంలో సరైన వైద్యం అందితే ప్రాణాలను కాపాడవచ్చని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మందమర్రి టోల్ ప్లాజా వద్ద శుక్రవారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు కేవలం జరిమానాల కోసం కాకుండా ప్రజల భద్రత కోసం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.వైద్య నిపుణులు డాక్టర్ సిద్ధార్థ,శైలేష్‌లు సీపీఆర్ విధానాన్ని ప్రాక్టికల్‌గా ప్రదర్శించి డ్రైవర్లు,ప్రజలకు శిక్షణ అందించారు. గుండెపోటు లేదా శ్వాస ఆగిన సందర్భాల్లో తక్షణ సహాయం అందించడం ద్వారా ప్రాణాలను నిలబెట్టవచ్చని వివరించారు.ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు యమధర్మరాజు, చిత్రగుప్తుడి వేషధారణలో ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన వల్ల కలిగే ప్రమాదాలను వినూత్నంగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ చేతుల మీదుగా డ్రైవర్లు, రోడ్డు పక్కన దుకాణాలు నిర్వహించే వారికి ఫస్ట్ ఎయిడ్ కిట్లు పంపిణీ చేశారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం వంటి నియమాలను పాటించాలని సూచించారు.కార్యక్రమంలో సీఐ పర్స రమేష్, ఎస్ఐలు ఆంజనేయులు, గంగారం శ్రీధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
**విలేకరులు కావలెను**
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్, కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# డీలిమిటేషన్ పేరిట దక్షిణాదిపై దాడి...బీజేపీ వెంటనే క్షమాపణ చెప్పాలి

## రాజకీయాలను పక్కనపెట్టి దక్షిణాది హక్కుల కోసం ఐక్యంగా ముక్తకంఠంతో పోరాడాలి

### కూకట్‌పల్లి కాంగ్రెస్ యువనేత గాదె శివ డిమాండ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్):** డీలిమిటేషన్ బిల్లు చట్టసభలకు వచ్చిన ఈ కీలక సమయంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఎంపీలు, అధికార పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు అన్నీ కలిసి మన హక్కుల కోసం ముక్తకంఠంతో పోరాడాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడింది. రేవంత్ రెడ్డి ఇప్పటికే తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. అలాగే ఎం.కె. స్టాలిన్, పినరాయి విజయన్ కూడా దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాన్ని గట్టిగా ప్రశ్నించారు. ఈ రోజు మీరు ప్రశ్నించకపోతే, రేపు దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయానికి మీరు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇది కేవలం రాజకీయ అంశం కాదు -- భవిష్యత్తులో మన రాష్ట్రాల అభివృద్ధి, హక్కులు, న్యాయం అన్నీ ప్రమాదంలో పడే పరిస్థితి. బీఆర్ఎస్, స్థానిక బీజేపీ, టీడీపీ, జనసేన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయాలను పక్కనపెట్టి దక్షిణాది హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఇది. తెలంగాణ రాష్ట్రం వేలాది అమర వీరుల త్యాగాల ఫలితం. సోనియా గాంధీ ప్రజల భావోద్వేగాన్ని గౌరవించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేశారు. అలాగే సుష్మా స్వరాజ్ కూడా తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే. అలాంటి పవిత్రమైన రాష్ట్రాలను అవమానించేలా బీజేపీకి చెందిన కొందరు నాయకులు మాట్లాడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయం. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలను పాకిస్తాన్‌తో పోల్చడం తెలుగు ప్రజలను అవమానపరచటమే. ఇది రెండు రాష్ట్రాల ప్రజల గౌరవాన్ని దెబ్బతీసే చర్య. బీజేపీ ఇప్పటికే విభజన హామీలను అమలు చేయకుండా, బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించకుండా దక్షిణాది రాష్ట్రాలను నిర్లక్ష్యం చేస్తున్న బీజేపీ, ఇప్పుడు ఇలాంటి వ్యాఖ్యలతో మరింత అవమానానికి పాల్పడుతోంది. దీనిపై బీజేపీ కేంద్ర నాయకత్వం నుంచి స్థానిక నాయకుల వరకు ప్రతి ఒక్కరూ బేషరతుగా క్షమాపణ చెప్పాలి. గత పన్నెండు సంవత్సరాలుగా దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయానికి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉంది.దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడుకోవడం కోసం మేము సిద్ధంగా ఉన్నాం. బీజేపీ వెంటనే తన వైఖరిని మార్చుకుని క్షమాపణ చెప్పాలి, లేదంటే ప్రజల తీర్పు తీవ్రంగా ఉంటుంది.

## ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్



**సశీస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 17(క్రైమ్ మిర్రర్):** రాజ్యసభ సభ్యునిగా వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఘనంగా విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విందు కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పలువురు కీలక నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జీనుగు పుల్లారావు కి దళితరత్న అవార్డు...శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ – బాబు జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో సేవలను గుర్తించి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసినగర్ కాలనీ కి చెందిన జీనుగు పుల్లారావు కి దళితరత్న అవార్డును అందించిన సందర్భంగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పుల్లారావు ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చిన్నోళ్ల శ్రీనివాస్, యడ్ల సత్యనారాయణ, కోటేశ్వరరావు, మణెమ్మ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దామెర భీమనపల్లిలో వైభవంగా వార్షికోత్సవ వేడుకలు



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల పరిధిలోని దామెర భీమనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, శుక్రవారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో, జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి జి.శారద, ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. ఈ వేడుకల్లో ఎంఈఓ శారద మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో, ఇలాంటి వార్షికోత్సవాలను నిర్వహించడం అభినందనీయమని, విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో, నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె, 'బడిబాట' కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ హెడ్ మాస్టర్ బిట్టు శ్రీనివాస్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మల్లమ్మ, ఉపాధ్యాయులు వై.మంజులత, కొండ శ్రీనివాస్, సభావత్ వెంకట్ కుమార్, మీనా, హైస్కూల్ సిబ్బందితో పాటు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్



గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం అరైవ్ అలైవ్ ప్రచారంలో 5వ రోజు జాయ్ ఆసుపత్రి సహకారంతో శంషాబాద్ రోడ్ బస్టాండ్, ఆరాంఘర్ వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యవసర వైద్య అధికారి, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి ఆటో, క్యాబ్ డ్రైవర్లు, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులకు శిక్షణా తరగతులను నిర్వహించారు. రహదారి ప్రమాదాలకు అత్యవసర స్పందన, ప్రాథమిక ప్రథమ చికిత్స, బాధితులను సురక్షితంగా నిర్వహించడం, గాయాల చికిత్సలో గోల్డెన అవర్ భావన, సీపీఆర్ పద్ధతులు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఏసీపీ టి.శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.రాజు, డాక్టర్ శ్రావణ్‌కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

### బీజేపీ గోషామహల్, గోల్కొండ ప్రబరి వై.శ్రీధర్

### దళిత రత్న అవార్డు గ్రహిత బచ్చల రాజుకు సన్మానం



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోని ముందుకు సాగాలని బీజేపీ గోషామహల్, గోల్కొండ ప్రబరి వై.శ్రీధర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా రవీంద్రభారతీలో దళిత రత్న అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. జీహెచ్ఎంసీ పరిధిలోని 120 డివిజన్‌కు చెందిన బచ్చల రాజుకి దళిత సంఘాలకు విశేష సేవలు అందించినందుకు దళితరత్న అవార్డుప్రకటించి సత్కరించారు. సామాజిక సేవ రంగంలో ఆయన చేసిన కృషిని గుర్తిసూ ప్రభుత్వం ఈ పురస్కారం అందజేయడం స్థానిక ప్రజల్లో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ కార్యాలయంలో రాజును శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.యాదగిరి, సీనియర్ నాయకులు గుడిసె యాదయ్య, డివిజన్ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఈ.వేణుగోపాల్, మంత్రి శేఖర్, భాస్కర్‌యాదవ్, శేశి, పెంటయ్య, జ్ఞానేశ్వర్, సతీష్, జంగయ్య, రాములు, రాజు, మురళీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిస్మత్ పూర్ పాఠశాల గ్రౌండ్ లో ఈ నెల 19న హిందూ సమ్మేళనం

### విజయవంతం చేయాలని నిరుడు శేఖర్ ముదిరాజ్ పిలుపు



**గండిపేట(క్రైం మిర్రర్):** కిస్మత్ పూర్ పాఠశాల ప్రాంగణంలో ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కిస్మత్ పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సమాజంలో ఐక్యత, సాంప్రదాయాలు మరియు సంస్కృతిని పరిరక్షించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ముఖ్యమని తెలిపారు. హిందూ సమ్మేళనం ద్వారా సమాజంలో అవగాహన పెంపొందించి, పరస్పర ఐక్యతను బలోపేతం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. కిస్మత్ పూర్ పరిసర ప్రాంతాల ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. హిందూ సమాజ అభివృద్ధి మరియు ఐక్యత కోసం నిర్వహించే ఈ సమ్మేళనానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ ముందుకు వచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభను విజయవంతం చేయడానికి తాము పూర్తిగా సహకరిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లకు తమవంతు సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సమాజానికి చెందిన ప్రముఖులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## నీటి సమస్యపై మునుగోడు సర్పంచ్ ప్రత్యేక దృష్టి

### నీటి సమస్య లేకుండా చూస్తాం : సర్పంచ్ రమాదేవి

**మునుగోడు ఏప్రిల్ 17 క్రైమ్ మిర్రర్:** గ్రామంలో నీటి సమస్య లేకుండా ఉండడమే ప్రధాన లక్ష్యం అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు..మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలో నీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం గమనించిన సర్పంచ్ రమాదేవి వెంటనే నీటి సమస్యను తీర్చేందుకు చర్యలు చేపట్టారు..శుక్రవారం రోజు 13,10,09 వ వార్డులో నీరు అందించేందుకు కమ్మగూడెంలో కొత్త మోటారు ఏర్పాటు చేయించారు..దీంతో గ్రామ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు..సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ ప్రధానంగా గ్రామంలో నీటి సమస్య లేకుండా చూస్తామన్నారు.వార్డు సభ్యులు పందుల గంగాధర్,గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

'గోల్డెన్ అవర్' ప్రాణ రక్షణలో కీలకం: డీసీపీ భాస్కర్
మందమర్రి టోల్ ప్లాజా వద్ద అవగాహన సదస్సు
సీపీఆర్‌పై ప్రత్యక్ష శిక్షణ

**మందమర్రి, ఏప్రిల్ 17( క్రైమ్ మిర్రర్):** రోడ్డు ప్రమాదాల్లో తొలి గంట 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమని,ఈ సమయంలో సరైన వైద్యం అందితే ప్రాణాలను కాపాడవచ్చని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మందమర్రి టోల్ ప్లాజా వద్ద శుక్రవారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు కేవలం జరిమానాల కోసం కాకుండా ప్రజల భద్రత కోసం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.వైద్య నిపుణులు డాక్టర్ సిద్ధార్థ,శైలేష్‌లు సీపీఆర్ విధానాన్ని ప్రాక్టికల్‌గా ప్రదర్శించి డ్రైవర్లు,ప్రజలకు శిక్షణ అందించారు. గుండెపోటు లేదా శ్వాస ఆగిన సందర్భాల్లో తక్షణ సహాయం అందించడం ద్వారా ప్రాణాలను నిలబెట్టవచ్చని వివరించారు.ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు యమధర్మరాజు, చిత్రగుప్తుడి వేషధారణలో ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన వల్ల కలిగే ప్రమాదాలను వినూత్నంగా ప్రదర్శించారు.ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ చేతుల మీదుగా డ్రైవర్లు, రోడ్డు పక్కన దుకాణాలు నిర్వహించే వారికి ఫస్ట్ ఎయిడ్ కిట్లు పంపిణీ చేశారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం వంటి నియమాలను పాటించాలని సూచించారు.కార్యక్రమంలో సీఐ పర్స రమేష్, ఎస్ఐలు ఆంజనేయులు, గంగారం శ్రీధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే తో భూ సమస్యలకు పరిష్కారం



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** భూముల రీ సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తాసిల్దార్ పి.శ్రీనివాసరావు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని ఎర్ర పహాడ్ మరియు చిల్పకుంట్ల రెవెన్యూ గ్రామములో రీ సర్వే పై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సరిహద్దు నిర్ణయించుటకు జిల్లా సర్వే అధికారి శ్రీనివాస రెడ్డి , సర్వే బృందం జిపిఓ లతో ప్రారంభించటం జరిగిందని అన్నారు.సర్వే సరిహద్దుల చట్టం 1923 ప్రకారం రీ సర్వే ప్రారంభించామని తెలిపారు.రీ సర్వే రైతుకు సంబంధించిన భూమి ఖచ్చితమైన కొలతలతో నిర్ధారించబడుతుందని ,సివిల్ కోర్టులలో కూడా రికార్డు చట్టపరముగా ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులందరూ రీ సర్వేకు సహకరించగలరని కోరారు. ఈ నాటి కార్యక్రమంలో ఆర్ఐ హాసన్ హమ్మద్, జిపిఓలు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం



చండూరు, క్రైమ్ మిర్రర్: రోడ్ సేఫ్టీ లో భాగంగా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు వెంటనే క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేయడానికి అందుబాటులో ఉన్న వ్యక్తులు గాయపడిన వారికి సిపిఆర్ ఎలా చేయాలి 108 వాహనం వచ్చేంతవరకు చేయవలసిన ప్రథమ చికిత్స గురించి చండూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు డా.రాజు సహాయంతో చండూరు ఎస్సై శివకుమార్ శుక్రవారం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణను పాకిస్తాన్ తో పోలుస్తూ తేజస్వి సూర్య మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**60 ఏళ్ల తెలంగాణ పోరాటం గురించి తెలుసుకో**

**తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలను బిజెపి పాలకులు ఓర్వలేక పోతున్నారు**

**బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పై మండి పడ్డ తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నాయకులు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** బిజెపి ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంట్ సమావేశాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును, ఇండియా, పాకిస్తాన్ ల అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విభజించారని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ తో పోలుస్తూ కించపరుస్తూ మాట్లాడారు. తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ ను కించపరుస్తూ మాట్లాడిన మాటలు ఏదైతే ఎంపీ మాట్లాడారో వాటిని వెంటనే వెన్నకితిస్కోని, తెలంగాణ ఉద్యమకారులకు, యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఎన్ నాయకుడు గొల్ల జాన్ హెచ్చరించారు.తెలంగాణ గురించి, తెలంగాణ పోరాటం గురించి అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదు అని అన్నారు. ఒకప్పుడు మీ కర్ణాటక ప్రాంతాలు కూడా హైదరాబాద్ రాష్ట్రంలో భాగమే..! నిజాం పాలనలో ఉన్నవే, తెలంగాణ చరిత్ర నీకు తెలవదు, మీ నరేంద్ర మోడీకి తెలవదు..! మీ తాత ముత్తాతల చరిత్ర ఏందో.. తెలుసుకొని మాట్లాడు తేజస్వి సూర్య..! బ్రిటిష్ కాలంలో ఇండియా - పాకిస్తాన్ విభజన ఎప్పుడు జరిగింది.? ఏపీ, తెలంగాణ విభజన ఎందుకు జరిగిందో..? అవగాహన లేకుండా రెండింటిని పోల్చుతూ మాట్లాడడం నీ తెలివి తక్కువ తనానికి నిదర్శనం అని అన్నారు. ఇలాంటి సిగ్గుమాలిన మాటలు మాట్లాడితే తెలంగాణలోనే కాదు.. నీ కర్ణాటకలోనూ నిన్ను చెప్పులతో కొడతారు..! అవకాశం వచ్చినప్పుడల్లా బిజెపి నేతలు తెలంగాణ పట్ల అక్కస్సును వెళ్లగాక్కుతున్నారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయినప్పటికీ.. ఏ చిన్న సంఘటన కూడా జరగకుండా కలిసిమెలిసి జీవనం సాగిస్తున్న తీరు బిజెపి పాలకులకు కంటగింపుగా కనపడుతుందా...? తెలంగాణ రాష్ట్ర ఎదుగుదల ఓర్వలేక పోతున్నారా..? బిజెపి ఎంపీ అలా అడ్డగోలుగా మాట్లాడుతున్నా తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎనిమిది మంది ఎంపీలు, అందులోని ఇద్దరు కేంద్ర మంత్రులు.. నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సిగ్గుచేటు. తేజస్వి సూర్య వ్యాఖ్యల పట్ల ప్రజలకు ఏం సమాధానం చెబుతారు.? తెలంగాణ కోసం ప్రాణాత్యాగం చేసిన వారిని.. ఉద్యమంలో జైలుకెళ్ళి, లాఠీ దెబ్బలు తిన్న ఉద్యమకారుల త్యాగాలను బిజెపి ఇంత చులకనగా చూస్తుందా..?అని గొల్ల జాన్ తన ఆవేదనను వ్యక్తం చేశారు.



# కూకట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల నిరసన

**డిప్యూటీ తహసీల్దార్ కి వినతి పత్రం అందించిన ఉపాధ్యాయులు**

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** టీజీఇజేఏసీ పిలుపుమేరకు కూకట్‌పల్లి మండల జేఏసీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మేడిపల్లి లో భోజన విరామ సమయంలో సమావేశమై, అనంతరం కూకట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని తమ డిమాండ్లపై ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ప్రభుత్వం తక్షణమే పీఆర్సీ నివేదికను తెప్పించి అందరికి అమోదయోగ్యమైన పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**డిప్యూటీ తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించిన ఉపాధ్యాయులు**

ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు ఎం. వెంకట్,ప్రధాన కార్యదర్శి విట్ఠల్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి గొడుగు శ్రీనివాస్, మండల అధ్యక్షులు బి. విఠల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు, ఎస్ టి యు అధ్యక్షుడు జెడ్. రవీందర్, కృష్ణ గోపాల్, టీఎస్ యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు మస్తాన్, కాంప్లెక్స్ కన్వీనర్లు రాజశేఖర్, రమేష్, రాధిక తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఈ నిరసనలో పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో కీలక చర్చల వేళ ప్రజాప్రతినిధులతో బొక్క బాల్‌రెడ్డి భేటీ





**గండిపేట(క్రైం మిర్రర్):** దేశ ప్రజాస్వామ్యానికి దేవాలయమైన పార్లమెంట్ భవనాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకులు బొక్క బాల్‌రెడ్డి సందర్శించారు. పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు మరియు దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన వంటి చారిత్రాత్మక అంశాలపై చర్చలు జరుగుతున్న కీలక సమయంలో ఆయన ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మని కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు, కీలక నేతలను కలిసి ప్రస్తుత దేశ రాజకీయ పరిణామాలు, తెలంగాణ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా బొక్క బాల్‌రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారతకు, దేశ ప్రజాస్వామ్య బలోపేతానికి బాటలు వేసే 33 శాతం రిజర్వేషన్ల నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నా తెలిపారు. చారిత్రాత్మక చర్చలు జరుగుతున్న వేళ పార్లమెంట్‌ను సందర్శించడం ఒక గొప్ప అనుభూతిని ఇచ్చింది తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ ఇతర జాతీయ నాయకులతో జరిగిన చర్చలు ప్రజా సేవలో మరింత ఉత్సాహంతో పని చేయడానికి నాకు స్ఫూర్తినిచ్చాయి అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే ఇటువంటి కీలక ఘట్టాలను ప్రత్యక్షంగా వీక్షించడం తనపై బాధ్యతను మరింత పెంచిందని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

# దివ్యాంగులకు స్కూటీలు, అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్






**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మండలానికి సంబంధించిన ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ సంక్షేమ ఫలాలను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగుల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేసిన త్రీ వీలర్ స్కూటీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణి చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు, డిజిటల్ రిపోర్టింగ్ కార్యకర్తలకు కొత్త మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, లబ్ధిదారులు ఈ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ధనుంజయ్, భాస శ్రీనివాస్ నేత, సామా ఇంద్రపాల్ రెడ్డి, దేవిడ్ దయానంద్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

**ఇబ్బందులు పడుతున్న ప్రజలు • కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ**



గండిపేట(క్రైం మిర్రర్): ప్రజల సమస్యలను అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని బస్తీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేతాజీనగర్ ప్రాథమిక పాఠశలలో ప్రహరీ లోపల విద్యుత్ అధికారులు విచ్చల విడిగా దేనికి ఉపయోగకరంగా లేకుండా విద్యుత్ స్తంభాలు వేసి వదిలేశారన్నారు. పాఠశాల విద్యార్థులు పీటీ సమయంలో ఆడుకుంటూ స్తంభాలను ఢీకోని గాయాలపాలవుతున్నారన్నారు. ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. అదే విధంగా శ్రీరామ్‌నగర్, వెంకటేశ్వర కాలనీ, నేతాజీనగర్ కాలనీలో ఎక్కడ చూసినా మురికి నీరు రోడ్లపై పారుతూ నడవడానికి వీలు లేకుండా దుర్వాసన వెదజల్లుతుందన్నారు. పక్కనే పాఠశాలల్లో విద్యార్థులు చదువుకుంటున్నా ఏళ్ల నుంచి ఏరులై పారుతున్న మురికీ నీరుని బాగు చేయాలన్న సోయి లేకుండా స్థానిక నాయకులు ఉన్నారన్నారు. ఏళ్లనాటి దాదాపుగా 20 సంవత్సరాల ముందు ఇల్లు లేని సమయంలో వేసిన కరెంటు స్తంబాలు ఇప్పుడు ఇళ్ల మధ్యలో నుంచి వేర్లు వేలాడుతూ ఇళ్లకి తాకేవిధంగా ఉన్నాయన్నారు. ఎవరైనా ఇల్లు కట్టుకుందాం అంటే కరెంట్ వైర్లు తాకుతాయి అన్న భయంతో ఎన్నో సార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్నా పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాలువ నీళ్లపై దృష్టి సారించికరెంట్ పోల్, వేలాడుతున్న వైర్లని మరమ్మత్తు చేసి స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. వాటర్ వర్క్ ఉన్నత అధికారులు మురికి నీరు రోడ్లపై పారకుండా అధికారులు దీనిపై దష్టిసారించి చుట్టు పక్కల ఉన్న పాఠశాల విద్యార్థులకు అదే విధంగా పాదాచారులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. నేతాజీనగర్ ప్రాథమిక పాఠశాలలో హైమాస్ట్ వీధి దీపాలు రాక కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ప్రహారీగోడ దూకి అక్కడి నల్లలు, పైపులను ధ్వంసం చేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొంపల్లి జగదీష్ నేత, వెంకటరమణ, అశోక్‌కుమార్, అనిల్, మల్లేష్‌యాదవ్, సింహాచలం, రిషి తదితరులున్నారు.

# దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**

**మధ్యాహ్న భోజన విరామ సమయంలో రాజేంద్రనగర్ తహసీల్దార్ బి.రాములుకి వినతిపత్రం సమర్పణ**




**గండిపేట(క్రైం మిర్రర్):** దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో రాజేంద్రనగర్ తహసీల్దార్ బి.రాములును కలిసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి, అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఇవే కాకుండా న్యాయబద్దమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదన్నారు. దీంతోనే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ ఏొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా భోజన విరామ సమయంలో రాజేంద్రనగర్ తహశీల్దార్కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగిందన్నారు.తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ప్రధాన డిమాండ్లు..జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలన్నారు. రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలన్నారు.హెల్త్ కార్డులను తక్షణమే అమలు చేయాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలన్నారు. 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ ఇచ్చి తరువాత నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలన్నారు. పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) నాయకులు తపస్ రాజేంద్రనగర్ శాఖ అధ్యక్షులు మదగని బాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి గుంజరి బాలకృష్ణ , కోశాధికారి అనిల్, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్, తపస్ సభ్యులు షాలిని, రాజేంద్రనగర్ అధ్యక్షులు టి. శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి ఖాదర్, ఉపాధ్యక్షులు నాగేందర్, వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 18-4-2026


# శాస్త్రీపురం--ఫలక్‌నూమా రైల్వే బ్రిడ్జీని ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు





**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తూ శాస్త్రీపురం--ఫలక్‌నూమా రైల్వే లైన్ వద్ద రూ.71 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన గ్రేడ్ సెపరేటర్(ఆర్‌వోబి)ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విఫ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌లు విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ బ్రిడ్జీ అందుబాటులోకి రావడం వల్ల శాస్త్రీపురం, ఫలక్‌నూమా, చట్టు పక్కల ప్రాంతాల ప్రజల ట్రాఫిక్ కష్టాలు శాశ్వతంగా తొలగిపోతాయని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ప్రాధాన్యత అని, నిర్ణీత సమయంలోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసినందుకు అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎన్ ధనంజయ్, టి ప్రేమ్ గౌడ్, సామా ఇంద్రపాల్ రెడ్డి, రాము గౌడ్, సరికొండ వెంకటేష్, మస్నా వెంకటేష్, సంకురి జయప్రకాష్, అడికె అర్జున్, దత్తు, బొల్లా వెంకటేష్, బాస శ్రీనివాస్, కళ్లెం లక్ష్మారెడ్డి, మహేష్, శ్రీనివాస్, గట్టయ్య, సన్నావుల, అనిల్, కోట పవన్, బోనకుర్తి రాము, ఖలీల్, షేక్ ఫైన్, యాదిరెడ్డి, ఓం ప్రకాష్, బాబురావు, శివ, జైస్వాల్, శ్రీనివాస్, పూల వెంకటేష్, సాయి రెడ్డి, లావణ్య, సుగుణ, సునీత, సుధాకర్ గౌడ్ , యంజాలశేఖర్, నాని, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## దేవాలయ విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాల ఆహ్వాన పత్రం అందజేత

**గండిపేట(క్రైం మిర్రర్):** గండిపేట మండలంలోని శ్రీ సీత లక్ష్మణ హనుమాన్ సమేత కోదండ రామచంద్ర స్వామి నూతన దేవాలయ విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఈ నెల 20,21,22,23వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ టి.అంజన్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోల్కొండ గోషామహల్ జిల్లా ఇన్‌చార్జీ వై.శ్రీధర్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు డి.లక్ష్మీనారాయణ, బీసీ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేష్, నార్సింగి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు ఏ.జైపాల్‌రెడ్డి, కిసాన్ మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, నార్సింగి మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నార్సింగి డిప్యూటీ కమిషనర్ దృష్టికి స్టీట్ వెండర్స్? సమస్యలు



గండిపేట(క్రైం మిర్రర్): మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మణికొండ, నెక్నాంపూర్ డివిజన్‌ల స్టీట్ వెండర్స్?తో కలిసి శుక్రవారం నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డికి సమస్యలను వివరించారు. స్టీట్ వెండర్స్? వ్యాపారం చేసుకునే ప్రాంతాల్లో చెత్త చెదారాలు ఎక్కడపడితే అక్కడ పడేయవద్దు అన్నారు. రోడ్లపై వ్యాపారాలలు చేయడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. దీని కారణంగా వాహనాదారులు, పాదాచారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నిర్ధేశించిన స్థలంలోనే చెత్త, కూరగాయలు వ్యర్థాలను వేసే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పర్మినెంట్ ప్లేస్ కాకుండా ఉదయం వ్యాపారం చేసుకోని రాత్రికి తమ తోపుడు బండ్లను తీసుకోని వెళ్లే విధంగా ఉండాలని సూచించారు. అలాగే వారాంతపు సంతలు జరిగే స్థలాన్ని పరిశీలించుకుంటూ శుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.రవికాంత్‌రెడ్డి, సి.బీరప్ప, జై, సిద్ధప్ప, వేణుకుమార్, శివకుమార్, స్టీట్ వెండర్స్? తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ రవీందర్ దత్తుకు వినతిపత్రం సమర్పించిన టీజీఈ జేఏసీ

ఉద్యోగుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి -- డిమాండ్

న్యాయబద్ధమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వానికి పిలుపు



**గండిపేట్. :( క్రైమ్ మిర్రర్ ):** రాష్ట్రంలోని ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని,న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యోగుల సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉండి పరిష్కారం కాకపోవడం పట్ల జేఏసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ, ఇంకా అనేక కీలక సమస్యలు అలాగే కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు.ఈ సమస్యలను పలుమార్లు ముఖ్యమంత్రి, సీఎస్ మరియు ప్రభుత్వఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సరైన స్పందన లభించలేదని జేఏసీ నాయకులు తెలిపారు.టీజీఈ జేఏసీ ఛైర్మన్ వి. లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా భోజన విరామ సమయంలో డివిజన్, మండల కేంద్రాల్లో ఆర్డీఓలు, తహశీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ మండల కేంద్రంలో తహసీల్దార్ రవీందర్ దత్తుకు వినతిపత్రం సమర్పించారు. జేఏసీ ప్రధాన డిమాండ్లలో పీఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల క్లియరెన్స్, హెల్త్ కార్డుల అమలు, సీపీఎస్ రద్దు, ఓపీఎస్ పునరుద్ధరణ, పెండింగ్ డీఏల విడుదల, వీఆర్‌ఏ సమస్యల పరిష్కారం, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల భద్రత, బదిలీల అమలు వంటి అంశాలు ఉన్నాయి.ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరారు.

## రెండోరోజూ నల్లదుస్తులతో డిఎంకె సభ్యులు

ఆదరాబాదరాగా చట్టాలను తేవడంపై కనిమొళి అభ్యంతరం

న్యూఢిల్లీ:మహిళా రిజర్వేషన్ అమలు, లోక్‌సభ సీట్ల పెంపు బిల్లులపై పార్లమెంటులో రెండోరోజు చర్చ ప్రారంభమైంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ సభ సాగుతోంది. ప్రభుత్వ తీరుపై మరోసారి ప్రతిపక్షాలు మండిపడ్డాయి. సభలో చర్చ జరుగుతుండగా మహిళా రిజర్వేషన్‌పై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని ఆక్షేపించాయి. కేంద్ర ప్రభుత్వం తీరుపై డీఎమ్‌కే ఎంపీ కనిమొళి మండిపడ్డారు. డిఎంకె ఎంపిలు వరుసగా రెండోరోజూ నల్లదుస్తులతో సభకు హాజరయ్యారు. హోం మంత్రి అమిత్ షా పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని ఈ సందర్భంగా కనిమొళి అన్నారు. రోజుల వ్యవధిలో బిల్లులు ఆమోదింపచేసుకోవాలనే ప్రయత్నంలో రాజకీయ లెక్కలు కనిపిస్తున్నాయని అన్నారు. ఇది అసలైన సమాఖ్య స్ఫూర్తి కాదని అన్నారు. రాష్ట్రాల హక్కులను ఈ ప్రభుత్వం గుర్తించట్లేదని అన్నారు. ఢిల్లీ సార్ల కోసమే రాష్ట్రాలు ఉన్నట్టు కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు. కేంద్రం చర్యలపై మండిపడ్డారు. డీలిమిటేషన్‌కు మహిళా రిజర్వేషన్ బిల్లు బందీగా మారిందని అన్నారు. ఈ వ్యవహారాన్ని డీలిమిటేషన్‌తో లంకె పెట్టకూడదని అన్నారు.



## విద్యార్థులు చక్కగా చదువుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్

**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యార్థులు చక్కగా చదువుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ అన్నారు. శివరాంపల్లి ఎంపీపీఎస్‌లో శుక్రవారం విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశం, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు, ప్రవేశ పాంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో శంకర్‌రాథోడ్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనునాయక్‌లు హాజరైయ్యారు. ఎంఈవో శంకర్‌రాథోడ్ మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధదించాలని సూచించారు. గురువల అంకితభావాన్ని కొనియాడుతూ పాఠశాల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ వారి భవిష్యత్తు విజయవంతం కావాలని ఆశీర్వదించారు. చిన్నారుల కోసం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఆనందోత్సవాలతో నిండాయి. కార్యక్రమంలో భాగంగా 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశ పాంప్లెట్‌ను ఆవిష్కరించారు. పాఠశాలలో అందిస్తున్న ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, పాదరక్షలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ బోధన వంటి సౌకర్యాలను ఈ పాంప్లెట్‌లో పొందుపరిచామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాలిని, ఉపాధ్యాయులు అనిత, ప్రభావతి, కృష్ణవేణి, దీప్తి, తేజ, అనిల్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీ తేజస్వి తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

పార్లమెంట్ వద్ద ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి నిరసన

రాష్ట్ర విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరం

ప్లకార్డులు చేతబట్టి కాంగ్రెస్ ఎంపీలతో కలిసి నినాదాలు చేసిన రామసహాయం




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య రాష్ట్ర విభజనపై ద్వేషపూరితంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పార్లమెంట్ వద్ద తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీలతో కలిసి ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడటాన్ని భారత్- పాకిస్తాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ బలిదానాలకు కాంగ్రెస్సే కారణమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కూడా వెనక్కు తీసుకోవాలని, ఇది తెలంగాణ అమరవీరుల త్యాగాలను అవమానపరచడమే అని అన్నారు. బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ పట్ల ద్వేషాన్ని వెళ్ళగక్కారని, పార్లమెంటు రికార్డుల్లో ఈ వ్యాఖ్యలను శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేస్తూ.. " బిజెపి క్షమాపణలు చెప్పాలి", " తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించాలి" అంటూ..నినాదాలతో హోరెత్తించారు.

## శంషాబాద్‌లో గోల్డెన్ అవర్స్ రెస్పాన్స్‌పై శిక్షణ కార్యక్రమం





**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆర్‌జీఏఐ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శంషాబాద్‌లోని వెజిటబుల్ మార్కెట్ పక్కన ఉన్న బేగమ్స్ ఫంక్షన్‌హాల్‌లో పోలీసులు క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులకు, సాధారణ ప్రజలకు గోల్డెన్ అవర్స్ రెస్పాన్స్‌పై శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.హనుమంత్‌రెడ్డి, బృందం శిక్షణ అందించారు. పిపిఆర్ ప్రాముఖ్యత, బేసిక్ లైఫ్ సపోర్ట్, ప్రాథమిక ఫస్ట్ ఎయిడ్, బాధితులను సురక్షితంగా నిర్వహించే విధంగా, ట్రామా కేర్‌లో గోల్డెన్ అవర్ భావనపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్ పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమలో శంషాబాద్ లాండ్ అర్డర్ డీసీపీ బి.రాజేష్, శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ నాగభూసణం, ఎస్‌హెచ్‌వోలు సంజీవులు, ప్రమోద్‌కుమర్, సిబ్బంది పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ మహా ధర్నాకు పోస్టర్ ఆవిష్కరణ

ఏప్రిల్ 18న ఇందిరా పార్క్ వద్ద కార్యక్రమం

యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపు

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 17: దేశ ప్రజల సమస్యలపై అవగాహన కల్పిస్తూ నిర్వహించనున్న యూత్ కాంగ్రెస్ మహా ధర్నాకు సంబంధించి పోస్టర్‌ను మిర్యాలగూడలో శుక్రవారం ఆవిష్కరించారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి కొర్ర రామ్ సింగ్ నాయక్ సూచనలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మద్దతుతో మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ సమక్షంలో డీసీసీ జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలకృష్ణ నివాసంలో మహా ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చిలుకూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా అంతర్జాతీయ సంబంధాల విషయంలో యువత చైతన్యంగా వ్యవహరించాలని అన్నారు.ఏప్రిల్ 18న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, పట్టణ యువజన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఖమ్మం ఐడీఓసీలో నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల భారీ నిరసన

### పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి -- టీజీఈజేఏసీ డిమాండ్

### ఉద్యోగుల ఐక్యతకు ఖమ్మం వేదిక... ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) ఆవరణలో ఈ రోజు మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సంయుక్త వేదిక టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసిన నేపథ్యంలో, ప్రభుత్వ దృష్టికి ఉద్యోగుల ఆవేదనను తెలియజేసేందుకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలపై పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు సరైన స్పందన రాకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలోని సుమారు 15.25 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పరిపాలన సమర్థవంతంగా సాగాలంటే ఉద్యోగుల సంక్షేమం అత్యంత కీలకమని, ఉద్యోగులు ప్రభుత్వ అభివృద్ధికి ప్రధాన భాగస్వాములని పేర్కొన్నారు. ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి సరైంది కాదని, సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే:**

పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ వెంటనే ప్రకటించి అమలు చేయాలి.

పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు విడుదల చేయాలి.

సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి.

ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్యం అందేలా ఈహెచ్ఎస్ / ఆరోగ్య కార్డుల సమస్యలు పరిష్కరించాలి.

ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, అలాంటి ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని, న్యాయమైన హక్కుల సాధన వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ రోజు ఖమ్మంలో జరిగిన నిరసన కార్యక్రమానికి ఉద్యోగుల నుంచి వచ్చిన విశేష స్పందన రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి సందేశమని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగుల ఐక్యతే తమ బలం అని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. సందర్భంగా ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ శ్రీజ కి టీజీఈజేఏసీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు భారీ సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈరోజు జరిగిన నిరసన కార్యక్రమం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం తో పాటు ఖమ్మం ఆర్ డి ఓ ఆఫీస్ సత్తుపల్లి కల్లూరు ఆర్డిఓ ఆఫీస్ ముందు మరియు అన్ని మండల కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఉద్యోగులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఉద్యోగుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజేష్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, అధ్యక్షులు పారుపల్లి నాగేశ్వరరావు, ఎస్.కె రంజాన్, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంగళరావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి తాళ్లూరి వేణు పి.ఆర్.టి.యు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, ఎస్జీపిఏటి అధ్యక్షులు పరిస పుల్లయ్య, వెంకటపతి రాజు టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్, టీజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు, టీఎన్జీవోస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జైపాల్, టీజీఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, నాయకులు తాళ్లూరి శ్రీకాంత్, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ విజయ్ కుమార్, టీజీవో కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్, డాక్టర్ బూరుగు శ్రీనివాస్, డాక్టర్ కిరణ్ కుమార్, ఇనపనూరి కిరణ్ కుమార్, డాకూరి బంగారి, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ బట్టు ఎంకన్న, డాక్టర్ దడిగల శ్రీనివాస్, డాక్టర్ కరీం, డాక్టర్ సర్వేశ్వరరావు, డాక్టర్ కార్తీక్ , మల్లెల మొగ్గల రాంబాబు, కృష్ణార్జున రావు, దేవేందర్, అగ్రికల్చర్ అసోసియేషన్ గెజిటెడ్ అధికారులు అరుణ కుమారి, అరుణ జ్యోతి, బాలాజీ, కిషోర్ బాబు, తార, కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న , అస్లాం ఖాన్, పెద్దినేని రాధాకృష్ణ ఏలూరి హరికృష్ణ కోణార్ ,బిక్కు, వెంకటరమణ, కోడి లింగయ్య, రాజు, రమణ యాదవ్, ఎర్ర రమేష్, లలిత కుమారి, విజయ, మృదుల, రాధికా రెడ్డి,కోటపాటి రుక్మారావు, దిలీప్ కుమార్, శంకర్, విక్కిరాల శ్రీనివాస్, పవన్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గెలుచుట అధికారులు స్థానిక ఆర్డిఓ ఆఫీస్ లో పాల్గొని వినతిపత్రం సమర్పించారు, తదితరులు పాల్గొన్నారు. 8 సిబ్బంది పాల్గొన్నారు.



## గోల్డెన్ అవర్,సీపీఆర్ పై అవగాహన కల్పించిన సీఐ మన్మథ కుమార్

**చౌటుప్పల్,ఏప్రిల్ 17,క్రైమ్ మిర్రర్ :** రహదారి ప్రమాదాలను తగ్గించడంతోపాటు, ప్రమాదంలో గాయపడిన వారిని తక్షణ ప్రాణ రక్షణ చర్యలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్- అలైవ్ క్యాంపెయిన్ -2026 ప్రోగ్రామ్ లో భాగంగా యాదాద్రి జిల్లా రోడ్డు భద్రత కార్యక్రమం ఐదవ రోజు గోల్డెన్ అవర్ ట్రైనింగ్ లో భాగంగా సీఐ జీ. మన్మథ కుమార్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలోని గవర్నమెంట్ హాస్పటల్ వద్ద డాక్టర్లు,అంబులెన్స్ డ్రైవర్లు, వాలంటీర్లూ, అక్కడున్న ప్రజలందరికీ రోడ్డు ప్రమాద సమయాల్లో అత్యవసర స్పందన పై అలాగే గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసర స్పందనపై శిక్షణ ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఫస్ట్ ఎయిడ్, బాధితులను సురక్షితంగా తరలించడం నేర్పించారు. అలాగే ప్రమాదంలో మొదటి గంట ప్రాముఖ్యత వివరించారు. 100,112 ఎమర్జెన్సీ కాల్స్ విశ్లేషణ కలిగించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి.మన్మథ కుమార్, చౌటుప్పల్ ఎస్సై ఉపేందర్ రెడ్డి, వారి సిబ్బంది, డాక్టర్లు, అంబులెన్స్ డ్రైవర్లు, వాలంటీర్లు, ఆశ వర్కర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి చేతన ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నేలకొండపల్లి మండలానికి చెందిన నిరుపేద విద్యార్థిని షేక్ తస్లీమా సుల్తానాకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాలేజీ ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ప్రస్తుతం ఆమె ఖమ్మంలోని ఎస్ఆర్బిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలలో ఎమ్మెస్సీ ఫిజిక్స్ మొదటి సంవత్సరం చదువుతోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండటంతో చదువును కొనసాగించడం కష్టసాధ్యంగా మారిందన్నారు. విషయం జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ దృష్టికి చేరడంతో ఆమె సూచన మేరకు చేతన ఫౌండేషన్ సభ్యులు స్పందించారు. కెనడా ప్రతినిధి నెమలపూరి సీతారామారావు స్నేహితులు మందారపు రాకేష్, శెట్టి ఆదిత్య సహకారంతో విద్యార్థిని విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు మొదటి సంవత్సరం కాలేజీ ఫీజును చెల్లించారు. చేతన ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు తమ వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ ట్రెజరర్ ముత్తినేని సురేష్, సభ్యులు చంద్రకాని నవీన్, షేక్ రషీద్, చలపతిరావు పాల్గొన్నారు.

## భూ అభివృద్ధి దరఖాస్తులపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మంచిర్యాల, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్):** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వెంచర్ల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం హాజీపూర్ మండలం వేంపల్లి, పట్టణంలోని రాజీవ్‌నగర్ ప్రాంతాల్లో వెంచర్లకు సంబంధించిన భూములను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పుష్పలత, పట్టణ ప్రణాళిక అధికారి సంపత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వెంచర్లకు సంబంధించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, భూమి రికార్డులను సరిచూసి నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బీజేపీ నేతలవి అన్నీ అబద్ధాలే హత్నూర తహశీల్దార్ ప్రెస్ మీట్

- భూముల కేటాయింపులపై హత్నూరలో హీట్
- కంపెనీలతో కుమ్మక్కై కబ్జా?
- సహకార సంఘ భూమిలోకి చొరబాటు ఆరోపణలు
- ఫిర్యాదులకు స్పందన లేదు.. బెదిరింపుల ఆరోపణ
- నేరేటి కుంట సర్వేలో ఆలస్యం?
- అవన్నీ అవాస్తవాలే: తహసిల్దార్ కౌంటర్
- పిఏసిఎస్ ఒప్పందమే ఆధారం
- జాయింట్ సర్వేతో నిజాలు బయటకు?
- రాజకీయంగా ముదురుతున్న భూముల వివాదం





**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 17:** హత్నూర మండలంలో ప్రభుత్వ భూముల కేటాయింపులపై వివాదం తలెత్తింది. ఒకవైపు స్థానిక బీజేపీ నేతలు తహశీల్దార్ పై అవినీతి ఆరోపణలు చేయగా, మరోవైపు తహశీల్దార్ ఎస్ కె పర్వీన్ షేక్ వాటిని ఖండిస్తూ... వివరణ ఇచ్చారు. బీజేపీ మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్ ఆరోపణల ప్రకారం, ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు కంపెనీలతో కుమ్మక్కై అక్రమ కేటాయింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. బోర్పట్ల గ్రామంలో ప్రాథమిక సహకార సంఘానికి కేటాయించిన 2 ఎకరాల భూమిలో అరబిందో తేరేనియం కంపెనీ సరిహద్దు గోడను కూల్చి, సహకార సంఘ భూమిలోకి ప్రవేశించి నిర్మాణ పనులు చేపడుతోందని ఆరోపించారు. ఇప్పటికే దాదాపు 10 స్తంభాలు నిర్మించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సహకార సంఘ సి.ఓ శ్రీనివాస్‌తో కలిసి స్థానిక యువకులు, బీజేపీ నాయకులు హత్నూర పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని విమర్శించారు. తహశీల్దార్ కు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వారి పై కేసులు పెడతామని బెదిరించారని ఆరోపించారు. అలాగే బోర్పట్ల నేరేటి కుంటలో నిర్మించిన ఎం బ్లాక్‌పై సర్వే విషయంలో కూడా ఆలస్యం జరుగుతోందని అన్నారు. ఇక ఈ ఆరోపణలపై హత్నూర తహశీల్దార్ ఫర్వీన్ షేక్ స్పందిస్తూ... ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. సర్వే నంబర్ 379లో జరుగుతున్న నిర్మాణాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తో ఒప్పందం మేరకే జరుగుతున్నాయని తెలిపారు. టిజిఐఐసి ద్వారా కంపెనీకి కొంత భూమి కేటాయించబడిందని, దానికి ఆనుకుని ఉన్న స్థలాన్ని పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంగా వినియోగించేందుకు గ్రామ సభలో తీర్మానం చేసినట్లు వెల్లడించారు. సొసైటీ చైర్మన్, కంపెనీ యాజమాన్యం సమక్షంలో సుమారు 2 గుంటల భూమి సర్దుబాటు చేసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం అదే స్థలంలో కంపెనీ ప్రహరీ నిర్మాణం చేపడుతోందని, రెవెన్యూ అధికారుల ప్రమేయం ఉందన్న వార్తలు నిరాధారమని తేల్చి చెప్పారు. నేరేటి కుంట ఎఫ్టీఎల్ భూమిపై వచ్చిన అనుమానాల నేపథ్యంలో జాయింట్ సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఘటనపై రాజకీయంగా విమర్శలు, ప్రతివిమర్శలు కొనసాగుతున్నాయి.

## డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద మౌలిక వసతులపై దృష్టి

### త్వరితగతిన పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలి: చైర్‌పర్సన్ సంధ్యారాణి




**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి,రాజారమేష్ శుక్రవారం పరిశీలించారు. 1వ వార్డు పరిధిలో నిర్మించిన డబుల్ ఇళ్ల వద్ద ఉన్న పైప్‌లైన్ పనులను తనిఖీ చేసిన ఆమె ప్రజల విన్నపం మేరకు పబ్లిక్ హెల్త్ శాఖ సహకారంతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రాంతంలో చెత్త, ముళ్ల చెట్లను తొలగించి శుభ్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రోడ్లు,మెట్లు నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు డబుల్ బెడ్‌రూం ఇళ్లలో నివాసం ఉండాలని కోరుతూ, అవసరమైన సదుపాయాలను దశలవారీగా మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా పనులు చేపట్టిన మున్సిపల్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ సాంబయ్య, బీఆర్ఎస్ నాయకులు పిల్లి సతీష్,ఆశవేణి సతీష్, కలకుంట్ల వంశీకృష్ణ, మణికుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాబ్ సిటీ భు నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు ఎలాంటి పనులు జరుగనివ్వం....!

### ఆగిపోయిన రిజిస్ట్రేషన్లు వెంటనే ప్రారంభించాలని రైతుల డిమాండ్

### రైతులకు న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదు...!

**మహేశ్వరం ప్రతినిధి ( క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం,నియోజకవర్గం రావిర్యాల ఫ్యాబ్ సిటీ భూ నిర్వాసితులకు న్యాయం జరిగేవరకు ఎలాంటి పనులు జరుగనివ్వమని రైతులు డిమాండ్ చేశారు శుక్రవారం ఫ్యాబ్ సిటీలో ఓ ప్రైవేట్ పరిశ్రమ కోసం పనులు ప్రారంభించడానికి వచ్చిన అధికారులను అడ్డుకున్న భూ నిర్వాసితులు, సంవత్సరాలుగా భూ పోరాటం చేసిన రైతులకు కేసులు ఉన్న సర్వే నంబర్ భూమిలో కొంతమందికి మాత్రమే ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి కోర్టు నుండి ఆర్డర్ రాగానే రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు కేసులు ఉన్న భూములలో మాకు ప్లాట్లు ఎలా ఇస్తారని ప్రభుత్వంపై మండిపడుతూ... ఏలాంటి కేసులు లేని భూములలో ఫ్యాబ్ సిటీలో భూములు కోల్పోయిన రైతుకులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతులను నష్టపరిహారం అందేవరకు భూ పోరాటం ఆగదని, ప్రాణాలైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు..



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.